SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267

సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 సంచిక : 233 ఎడిటర్ : విక్రం కుమార్ శుక్రవారం 02 మే 2025 ప్రచురణ : హైదరాబాద్ పేజీలు: 8 వెల: రూ.5



ఇంటిని...
## నిర్మించి ఇస్తాం

- నలుగురు పిల్లలను చదివించే బాధ్యత సాహో ఫౌండేషన్‌ది
- బంగారు కుటుంబానికి సీఎం చంద్రబాబు హామీ

2లో

'ఉపాధి' శ్రామికులకు
## ప్రమాద పరిహారం పెంపు

- మృతి చెందినా, తీవ్ర అంగవైకల్యానికి గురైనా రూ.2 లక్షల సాయం
- మృతుల కుటుంబాలకు కేంద్ర బీమా పథకాల కింద మరో రూ.2 లక్షలు
- 'ఉపాధి శ్రామికుల ఆత్మీయ కలయిక' సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రకటన




# భారత్‌లో సృష్టిద్దాం.. జగతికి అందిద్దాం

- ప్రపంచ వినోద కేంద్రంగా దేశం
- 'వేవ్స్' సదస్సులో ప్రధాని మోదీ
- హాజరైన సినీ, వాణిజ్యరంగ ప్రముఖులు

**మే 1, సమయం న్యూస్,** ముంబయి: సంగీతం, సినిమా, గేమింగ్ రంగాల్లో భారత్ ప్రపంచ కేంద్రంగా ఉదయిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్‌లో 'ఆరెంజ్ ఎకానమీ' (సృజనాత్మక ఆర్థికవ్యవస్థ) పరిఢవిల్లుతోందని తెలిపారు. ప్రపంచం కొత్తదనం కోరుకొంటున్న ఈ తరుణంలో ''భారత్‌లో సృష్టిద్దాం, జగతికి అందిద్దాం'' నినాదంతో మనం ముందడుగు వేయడానికి ఇదే సరైన తరుణమని చెప్పారు. దేశంలో తొలిసారిగా ముంబయిలో గురువారం ప్రారంభమైన నాలుగు రోజుల 'వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్' (వేవ్స్ 2025)ను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. నగర శివారులోని బాంద్రా కుర్లా కాంప్లెక్సులో గల జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటరులో ఏర్పాటుచేసిన ఈ సదస్సులో ప్రధాని ప్రసంగిస్తూ.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సృజనశీలురు,



తరువాయి 2లో

సరిహద్దులో
## ఉగ్రకుట్ర భగ్నం..

- శ్రీనగర్‌లో పోలీసు సోదాలు

**మే 1, సమయం న్యూస్, ఢిల్లీ:** అమృత్‌సర్ సమీపంలోని పాక్ సరిహద్దులో ఉగ్ర కుట్రను మన బలగాలు భగ్నం చేశాయి. బీఎస్‌ఎఫ్, పంజాబ్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో భారీగా ఆయుధాలు పట్టుబడ్డాయి. వాటిలో తుపాకులు, గ్రనేడ్లు ఉన్నాయి. బీఎస్‌ఎఫ్ నిఘా విభాగ సమాచారం మేరకు బుధవారం రాత్రి ఈ ఆపరేషన్ నిర్వహించారు. శ్రీనగర్‌లో 21 ప్రాంతాల్లో పోలీసులు సోదాలు నిర్వహించారు. అల్ ఉమర్ ఉగ్రవాద సంస్థ

తరువాయి 2లో






బడ్జెట్ పద్మనాభంలా
# లెక్కలేసుకుంటున్నా

- గత ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పులు రూ.8.29 లక్షల కోట్లు
- రాష్ట్ర రాబడిలో నెలకు రూ.6,500 కోట్లు అప్పలకే పోతోంది
- ఆర్టీసీ కార్మికులారా... సమ్మె ఆలోచన వద్దు
- కార్మిక దినోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

**మే 1, సమయం న్యూస్,** హైదరాబాద్: నెల జీతంలో నిత్యావసరాలు, ఇతర ఖర్చులకు బడ్జెట్ పద్మనాభం వేసుకునే లెక్కల మాదిరి రాష్ట్ర ముఖ్యమంత్రిగా తానూ లెక్కలు వేసుకుంటున్నానని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రతినెలా రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం రూ.18,500 కోట్లు కాగా

తరువాయి 2లో

కులగణనలో తెలంగాణది
## రాంగ్ మోడల్

- రేవంత్ సర్కారు చేసింది బీసీ వ్యతిరేక సర్వే
- కేంద్ర నిర్ణయాన్ని తమ ఘనతగా రాహుల్ చెప్పకోవడం సిగ్గుచేటు
- 2010లోనే భాజపా కులగణనకు అనుకూలంగా కేంద్రానికి లేఖ రాసింది: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

2లో





# మరో 25 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 'స్లాట్'

- ఈ నెల 12 నుంచి అమలులోకి..
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**మే 1, సమయం న్యూస్,** హైదరాబాద్: స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో పైలట్ ప్రాజెక్టు కింద ప్రవేశపెట్టిన స్లాట్ విధానాన్ని ఈ నెల 12వ తేదీ నుంచి మరో 25 కార్యాలయాల్లో అమలులోకి తేనున్నామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. గత నెల 10వ తేదీ నుంచి 22 కార్యాలయాల్లో అమలు చేస్తున్న స్లాట్ విధానానికి మంచి స్పందన లభించిందని తెలిపారు. గత నెలాఖరుకు రోజుకు సగటున 866 దస్తావేజుల రిజిస్ట్రేషన్లు జరిగాయన్నారు. రెండో దశలో ఫరూఖ్‌నగర్, షాద్‌నగర్, మహేశ్వరం, వనస్థలిపురం, శేరిలింగంపల్లి, ఉప్పల్, ఘట్‌కేసర్, నారపల్లి, మల్కాజిగిరి, జనగామ, ఘన్‌పూర్, నర్సంపేట, బీబీనగర్, మంచిర్యాల, పెద్దపల్లి, కల్వకుర్తి, వనపర్తి, గద్వాల, గజ్వేల్, సిద్దిపేట అర్బన్, రూరల్, రంగారెడ్డి, వరంగల్, హైదరాబాద్, హైదరాబాద్ దక్షిణ

తరువాయి 2లో

పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును
## రెండేళ్లలో పూర్తి చేస్తాం

: మంత్రి ఉత్తమ్

2లో



# బడ్జెట్ పద్మనాభంలా లెక్కలేసుకుంటున్నా

(మొదటిపేజీ తరువాయి)

సుమారు రూ.30 వేల కోట్లు అవసరమని, దాదాపు రూ.12 వేల కోట్ల ఆదాయం తక్కువగా ఉందని వివరించారు. అయినా ఏ సంక్షేమ పథకాన్ని ఆపలేదని అన్నారు. నెలవారీ వచ్చే ఆదాయంలో రూ.6,500 కోట్లు అప్పులకు, రూ.6 వేల కోట్లు జీతభత్యాలు, పింఛన్లకు చెల్లిస్తున్నట్లు తెలిపారు. రవీంద్రభారతిలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్మిక దినోత్సవంలో ఆయన మాట్లాడారు. "తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పదేళ్ల కాలంలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని సరిదిద్దుతున్నాం. రాష్ట్రాన్ని గాడిన పెట్టే క్రమంలో నాతోపాటు మంత్రివర్గ సహచరులు ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపారు. పది సంవత్సరాలు పాలించిన కేసీఆర్ ప్రభుత్వం రూ.8.29 లక్షల కోట్ల అప్పులు చేసింది. అయినా పేదలు మరింత నిరుపేదలుగా మారారు. కేసీఆర్ కుటుంబానికి మాత్రం టీవీలు, దినపత్రికలు, ఫాంహౌస్‌లు, వ్యాపారాలు.. ఇలా వివిధ రూపాల్లో రూ.వేల కోట్ల ఆదాయం వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రూ.1.58 లక్షల కోట్లు అప్పు చేస్తే.. అందులో రూ.1.52 లక్షల కోట్లు ఆయన (కేసీఆర్) చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించడానికే పోయింది. కార్మిక సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. అసంఘటిత కార్మికుల కోసం గిగ్ వర్కర్స్ పాలసీని త్వరలో తీసుకురాబోతున్నాం. దేశానికే రోల్ మోడల్‌గా నిలవనుంది.

**కేసీఆర్ మాటలకు మోసపోవద్దు**

కేసీఆర్ హయాంలో ఎక్కడ అవకాశం ఉంటే అక్కడి నుంచి కుప్పలుగా అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని మాకు అప్పగించారు. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే మూడేళ్లకే కూలిపోయింది. మనం ఇల్లు కట్టుకున్నా సుమారు 50 ఏళ్ల వరకు ఉంటుంది. చిన్న గుడిసె వేసుకున్నా పదేళ్లు ఉంటుంది. మళ్లీ ఇప్పుడు కపట నాటక సూత్రధారి మాదిరిగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారు. ఆయన మాటలు నమ్మి మోసపోవద్దు. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు కుటుంబ సభ్యులతో కూడా ఫోన్‌లో మాట్లాడుకోలేని పరిస్థితి ఉండేది. ఇప్పుడు మేం స్వేచ్ఛ, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం.

**ఆర్టీసీ కార్మికులూ.. పంతాలు వద్దు**

మేం అధికారంలోకి వచ్చాక అప్పుల్లో ఉన్న ఆర్టీసీని లాభాల వైపు నడిపిస్తున్నాం. ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తామని నోటీసులు ఇస్తున్నారు. మీకు (కార్మికులకు) నేను విజ్ఞప్తి చేస్తున్నా.. సమ్మె ఆలోచన వద్దు. ఈ సంస్థ మీది. రాజకీయ ప్రోత్సాహంతో సమ్మెకు వెళ్తే సంస్థ దెబ్బతినే ప్రమాదం ఉంది. పంతాలు, పట్టింపులకు పోవద్దు. ఇప్పుడిప్పుడే గాడిన పడుతున్నాం. మరో ఏడాది అయితే కుదురుకుంటాం. ఏవైనా డిమాండ్లు ఉంటే మంత్రితో మాట్లాడండి. చేయగలిగేది ఏదైనా ఉంటే తప్పకుండా చేస్తాం. వచ్చే ఆదాయాన్ని ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచించండి. పైసా కూడా నేను ఇంటికి తీసుకువెళ్లను. అవినీతికి పాల్పడను. మీ కోసమే ఖర్చు చేస్తా. ప్రభుత్వాన్ని సమ్మెలు, ఇతర కారణాలతో నష్టపరచవద్దు. గ్రామాల్లో ఎవరికైనా ఆరోగ్యం బాగాలేనప్పుడు పత్యం చేయాలని చెబుతుంటారు. ఇప్పుడు రాష్ట్ర ఆర్థిక ఆరోగ్యం కూడా బాగాలేదు. మీరు మద్దతిస్తేనే ఈ ప్రభుత్వం ఏర్పడింది. మీలో ఒక కుటుంబ సభ్యుడిగా చెబుతున్నా. కార్మికుల సంక్షేమం కోసమే పనిచేస్తున్నాం. కష్టమైనా ఉన్నది ఉన్నట్టు చెప్పాల్సిన బాధ్యత నాపై ఉంది" అని సీఎం అన్నారు. అనంతరం పలు యాజమాన్యాలకు, కార్మికులకు శ్రమశక్తి పురస్కారాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు రాజ్‌ఠాకూర్, కాలె యాదయ్య, శంకర్, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్‌రావు, కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, కనీస వేతనాల బోర్డు ఛైర్మన్ జనక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఉపాధి' శ్రామికులకు ప్రమాద పరిహారం పెంపు

అమరావతి: పని ప్రదేశంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన, తీవ్ర అంగవైకల్యానికి గురైన ఉపాధి శ్రామికులకు ఇస్తున్న రూ.50 వేల పరిహారాన్ని రూ.2 లక్షలకు పెంచుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రకటించారు. 2006 తర్వాత ఇప్పటి వరకు పరిహారం పెంచలేదని ఆయన అన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద మరో రూ.2 లక్షలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఇందుకోసం ఒకే రోజు కోటి మంది శ్రామికుల పేర్లు బీమా పథకాల్లో నమోదు చేయించినట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా గురువారం మంగళగిరిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఉపాధి శ్రామికుల ఆత్మీయ కలయిక' సభలో ఆయన ప్రసంగించారు. 'వైకాపా ప్రభుత్వం అప్పులపాలు జేసిన రాష్ట్రానికి ఉపాధి హామీ పథకం వెన్నెముకగా నిలిచింది. గత ఆర్థిక సంవత్సరం (202425)లో రూ.10,660 కోట్లు



ఖర్చు చేశాం. ఇందులో రూ.6,194 కోట్లు వేతనాలకు, మరో రూ.4,023 కోట్లు మెటీరియల్ కింద వెచ్చించాం. వీటితో గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, గోకులాలు, పశువులకు నీటితొట్టెలు, నీటి కుంటలు నిర్మించాం. పెద్ద ఎత్తున పండ్ల తోటలు పెంచాం. ఈ ఏడాది కూడా 4 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, 500 కి.మీ. పొడవున సిమెంట్ కాలువలు నిర్మించబోతున్నాం. శ్రామికులంటే నాకు అత్యంత గౌరవం. నా దృష్టిలో వారు కూడా శాస్త్రవేత్తలే. అందుకే ఉపాధి పథకంలో కూలీలు అనే పదాన్ని తొలగించి, శ్రామికులు అని చేర్చాం. కేంద్రం ప్రకటించిన కనీస వేతనం రూ.307 వచ్చేలా తగు చర్యలు తీసుకుంటున్నాం.

*** వ్యవసాయాన్ని అనుసంధానించేలా కృషి**

వ్యవసాయ రంగాన్ని ఉపాధి పథకానికి అనుసంధానించే విషయమై కేంద్ర ప్రణాళిక సంఘం, 16వ ఆర్థిక సంఘం కేంద్రానికి సిఫార్సు చేయాలి. జల్‌జీవన్ మిషన్‌లో రూ.87 వేల కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు పంపాం. ఇందులో రూ.29 వేల కోట్లతో పనులు చేయిస్తున్నాం. మిగతా నిధులు కూడా కేంద్రం ఇస్తుందని ఆశిస్తున్నా' అని పవన్ అన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, కమిషనర్ కృష్ణతేజ, ఉపాధి డైరెక్టర్ షణ్ముఖరావు తదితరులు మాట్లాడారు. జిల్లాకు 10 మంది చొప్పున ఉపాధి శ్రామికులు కార్యక్రమానికి హాజరయ్యారు. పవన్‌తో మాట్లాడించి, జిల్లాల వారీగా గ్రూప్ ఫొటో దిగారు.

ఉపాధిలో యువతకు 'ఇంటర్న్‌షిప్'

నేటి యువతకు శ్రామికుల కష్టం తెలియాలనే ఉద్దేశంతో ఉపాధి హామీ పథకంలో వారికి ఇంటర్న్‌షిప్ కోసం ప్రణాళిక రూపొందిస్తున్నాం. దీనివల్ల యువతకు కొంత ఆదాయంతోపాటు శారీరక శ్రమ తెలుస్తుంది. చాలామంది మొబైల్, టీవీకి అతుక్కుపోయి విలువైన సమయాన్ని వృథా చేస్తున్నారు. శారీరక శ్రమ ఉంటే మానసిక సమస్యలు ఎందుకొస్తాయి? మా పిల్లలు ఎప్పుడైనా డిప్రెషన్ అంటే భోజనం చేయొద్దని, శ్రమ పడాలని చెబుతా. ఉపాధిలో నీటి సంరక్షణ వంటి కీలక బాధ్యతలు యువతకు అప్పగిస్తే ఎలా ఉంటుందో పరిశీలించాలని అధికారులను ఆదేశించా. తాగునీటి విలువ, వర్షపు నీటి సంరక్షణతో లాభాలను యువత తెలుసుకోవాలి. నేను స్వయంగా దుక్కి దున్నాను. తోటలో గుంతలు తీశా.

# పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేస్తాం

మహబూబ్‌నగర్‌నాగర్‌కర్నూల్ : రానున్న రెండేళ్లలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును, వచ్చే మార్చి 31 నాటికి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని స్పష్టమైన హామీ ఇస్తున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి గురువారం ఆయన పర్యటించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు జలాశయాలు, పంప్‌హౌస్‌లు, కాలువలు, టన్నెళ్లను పరిశీలించారు. తొలుత నార్లాపూర్ పంప్‌హౌస్‌ను సందర్శించగా ఈఎన్‌సీ అనిల్‌కుమార్, సలహాదారు పెంటారెడ్డి, సీఈ విజయభాస్కర్ అక్కడి పరిస్థితులను వివరించారు. విద్యుత్తు ఉపకేంద్రాలకు రూ.262 కోట్లు కేటాయించామని, ఎప్పటిలోగా పనులు పూర్తి చేస్తారని అధికారులను ప్రశ్నించగా.. ఈ నెలాఖరుకల్లా పూర్తి చేస్తామని వారుచెప్పారు. తర్వాత నార్లాపూర్ ఇన్‌టేక్‌వెల్, కేఎల్ఐ పంప్‌హౌస్, నార్లాపూర్ రిజర్వాయర్, హెడ్ రెగ్యులేటర్, డెలివరీ సిస్టర్న్‌లను.., 6వ కిలోమీటరు వద్ద నార్లాపూర్ ఏదుల జలాశయాల మధ్య గ్రావిటీ కాలువ పనులను పరిశీలించారు. అక్కడి నుంచి ఏదుల జలాశయం, పంప్‌హౌస్‌లను, ఉయ్యాలవాడలో నిర్మిస్తున్న నీటిపారుదలశాఖ భవన సముదాయాలను సందర్శించారు. అనంతరం వట్టెం పంప్‌హౌస్ వద్ద పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.

**భారాస హయాంలో అన్యాయం**

నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో విలేకరుల సమావేశంలో ఉత్తమ్ మాట్లాడారు. భారాస హయాంలో పాలమూరుకు అన్యాయం జరిగిందన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక ఏపీ కృష్ణా జలాలను 6070 శాతం అధికంగా వినియోగించుకుంటోందన్నారు. రూ.20 30 కోట్లు ఖర్చు పెడితే టెలీమెట్రీలు పెట్టే అవకాశమున్నా అప్పట్లో ప్రభుత్వం పెట్టలేదని విమర్శించారు. రూ.38 వేల కోట్లతో ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్ద నిర్మిస్తే 1.60 లక్షల ఎకరాలకు సాగునీరందేదని మంత్రి అన్నారు. ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నామని చెప్పారు. టన్నెల్‌లో ఆచూకీ లభించని మిగిలిన ఆరుగురి కుటుంబాలకు కూడా రూ.25 లక్షల చొప్పున పరిహారం అందించామన్నారు. పర్యటనలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, రాజేశ్‌రెడ్డి, నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ కలెక్టర్ సంతోశ్ పాల్గొన్నారు.

# భారత్‌లో సృష్టిద్దాం.. జగతికి అందిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

స్టార్టప్స్ పరిశ్రమల అధినేతలు, విధాన రూపకర్తలను వేవ్స్ ఒక వేదిక మీదకు తెచ్చిందన్నారు. ఈ వేదిక భారత్‌ను మీడియా, వినోదం, డిజిటల్ ఆవిష్కరణల్లో ప్రపంచ కేంద్రంగా నిలబెడుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశం అంతర్జాతీయ చలనచిత్ర నిర్మాణకేంద్రంగా అవతరిస్తున్న నేపథ్యంలో ప్రపంచ ప్రతిభకు వేదికగా మారే సామర్థ్యం వేవ్స్ సంతరించుకొంటుందన్నారు. ఇండియన్ 'ఖానా' మాదిరిగానే 'గానా' కూడా ప్రపంచ ప్రసిద్ధం అవుతుందన్నారు. తెర పరిమాణం చిన్నదిగా మారుతున్న ప్పటికీ, పరిధి అనంతమని వ్యాఖ్యానించారు. విభజనవాదం, హానికారకమైన భావజాలాల నుంచి యువతను రక్షించాల్సిన అవసరం ఉందని.. మన సాంస్కృతిక సమగ్రతను నిలబెడుతూ సానుకూల విలువలను పెంపొందించడానికి 'వేవ్స్' ఒక ముఖ్యమైన వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు. సదస్సులో భారత్ పెవిలియన్‌ను ప్రధాని ప్రారంభించారు. దేశం సాధించిన ముఖ్యమైన ఆవిష్కరణలకు ఇది ప్రతిబింబమని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ప్రదర్శనలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మహారాష్ట్ర పెవిలియన్‌ను సైతం ప్రధాని సందర్శించారు.

**కీరవాణి స్వరాలతో ప్రారంభం**

సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి స్వరపరచిన రుగ్వేదంలోని ఉత్తేజపరిచే శ్లోకం ప్రార్థనగీతంగా వేవ్స్ సదస్సు ప్రారంభమైంది. ప్రముఖ గాయని శ్రేయాఘోషల్ బృందం దీనిని ఆలపించింది. బాలీవుడ్ నటుడు షారుక్‌ఖాన్ అతిథులకు స్వాగతం పలికారు. చిరంజీవి, ఎస్.ఎస్. రాజమౌళి, రజనీకాంత్, మోహన్‌లాల్, హేమామాలిని, అనుపమ్‌ఖేర్ తదితర సినీరంగ ప్రముఖులు భారతీయ ప్రతిభకు ఒక వేదిక కల్పించిన ప్రధాని దార్శనికతను అభినందిస్తూ ప్రసంగించారు. రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ సహా పలువురు వాణిజ్యరంగ ప్రముఖులూ సదస్సుకు హాజరై ప్రసంగించారు.

*** పహల్గాం దాడి అతి క్రూరం: రజనీకాంత్**

తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ తన ప్రసంగంలో పహల్గాం ఉగ్రదాడిని ప్రస్తావించారు. ఆ దాడి అతి క్రూరమైనదని, యోధుడైన ప్రధాని మోదీ జమ్మూకశ్మీర్‌లో శాంతిని పునరుద్ధరిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కొంతమంది ప్రముఖులతో ఏర్పాటు చేయదలచిన ప్రధాని విందు కార్యక్రమం పహల్గాం విషాదం కారణంగా రద్దయింది. సంగీత కళాకారులతో సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమానికి సైతం మోదీ హాజరు కాలేదు.

## సరిహద్దులో ఉగ్రకుట్ర భగ్నం..

(మొదటిపేజీ తరువాయి)

వ్యవస్థాపకుడు ముస్తాక్ అహ్మద్ జర్గార్ అలియాస్ లాత్రమ్ (ఐసీ814 విమాన హైజాక్ నిందితుడు) నివాసంలోనూ తనిఖీలు చేపట్టారు. వాస్తవాధీన రేఖ వెంబడి పాక్ సైన్యం వరసగా ఏడోరోజు కూడా కాల్పులు జరిపింది. మూడు జిల్లాల్లోని ఏడు సెక్టార్లలో జరిగిన దాడుల్ని మన సైన్యం ధీటుగా తిప్పికొట్టింది. పాకిస్థాన్ నటులు మహీరా ఖాన్, హనియా ఆమిర్, అలీ జాఫర్‌ల ఇన్‌స్టాగ్రాం ఖాతాలను భారత్‌లో స్తంభింపజేశారు.

## కులగణనలో తెలంగాణది రాంగ్ మోడల్

దిల్లీ: కేంద్ర ప్రభుత్వ కులగణన నిర్ణయానికి సంబంధించిన ఘనత తమదేనని కాంగ్రెస్ చెప్పడాన్ని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి తప్పుపట్టారు. ఆయన గురువారం ఇక్కడ తన నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. "మోదీ పదేళ్లలో కులగణన ఎందుకు చేయలేదు అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నిస్తున్నారు. 2010లో రేవంత్‌రెడ్డి ఏ పార్టీలో ఉన్నారో మాకు తెలియదు. కులగణనకు అనుకూలంగా భాజపా 2010లోనే తన వైఖరి చెప్పింది. నాడు లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత సుష్మాస్వరాజ్ తాము ఇందుకు అనుకూలంగానే ఉన్నామని, 2011 జనాభా లెక్కలతోపాటు కులగణన చేపట్టాలని అప్పటి ఆర్థికమంత్రి ప్రణబ్ ముఖర్జీకి లేఖ రాశారు. కాంగ్రెస్ మాత్రం ఆ అంశాన్ని పక్కనపెట్టి 2011లో కేవలం జనగణన మాత్రమే చేసింది" అని వివరించారు. మోదీ సర్కారు బీసీలకు అనుకూలంగా తీసుకున్న కులగణన నిర్ణయాన్ని తమ ఘనత అన్నట్లు రాహుల్ గాంధీ చెప్పుకోవడం సిగ్గుచేటు అని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. "మా ప్రభుత్వం దేశానికి, సమాజానికి జరిగే మేలును దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకుంటుంది తప్ప, రాహుల్ గాంధీకో, కాంగ్రెస్ పార్టీకో భయపడి కాదు. కులగణన ద్వారా ఎట్టిపరిస్థితుల్లోనూ ముస్లింలను బీసీల్లో చేర్చబోం. మత ప్రాతిపదికన ఎవరినీ బీసీల్లో చేర్చే ప్రసక్తే ఉండదు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కులగణనను ఒక తంతుగా చేశారు తప్ప, అందులో శాస్త్రీయత లేదు. అది కులగణన కాదు. కేవలం సర్వే మాత్రమే. తెలంగాణలో కనీసం 50% ఇళ్ల నుంచి కూడా వివరాలు సేకరించలేదు.

## ఇంటిని నిర్మించి ఇస్తాం

నెల్లూరు, ఆత్మకూరు: నారంపేట వేదికపై బంగారు కుటుంబం ప్రాముఖ్యతను సీఎం చంద్రబాబు వివరించారు. అందులో భాగంగా ఎంపికైన ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన జ్ఞానమ్మ కుటుంబం గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జ్ఞానమ్మ మాట్లాడుతూ... యానాది సామాజికవర్గానికి చెందిన తనకు భర్త సుబ్రహ్మణ్యం, నలుగురు పిల్లలున్నారన్నారు. భర్త కూలికి వెళ్లి డబ్బు తెస్తేనే ఇల్లు గడుస్తుందని చెప్పారు. లేదంటే పస్తులుండాల్సిందేనని, అడుక్కొచ్చి పిల్లలకు అన్నం పెట్టాల్సి వస్తోందన్నారు. పిల్లలను చదివించుకోవాలని ఉందని చెప్పారు. ఇల్లు కట్టించి ఇవ్వాలని కోరారు. చంద్రబాబు స్పందిస్తూ... జ్ఞానమ్మ నలుగురి పిల్లలకూ ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున రూ.4 లక్షలను బ్యాంకులో డిపాజిట్ చేస్తామని, స్థలం మంజూరు చేయడంతో పాటు ఇల్లు కట్టించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. పిల్లలకు విద్యనందించే బాధ్యతను మర్రిపాడుకు చెందిన సాహో ఫౌండేషన్ నిర్వాహకులు నాగేశ్వరరావుకు అప్పగించారు.

## మరో 25 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 'స్లాట్'

(మొదటిపేజీ తరువాయి)

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పైలట్ కింద స్లాట్ విధానం అమలు చేస్తామని వివరించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 22 కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్‌పై అధికారులను అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యాలయాల సేవలపై పోస్టు కార్డు ద్వారా అభిప్రాయాలు తీసుకోగా.. 94 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా చంపాపేట్‌కు చెందిన విష్ణుగౌడ్‌తో మంత్రి ఫోన్‌లో మాట్లాడి స్పందన తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్లకు వినియోగించే ఇంటర్నెట్ వేగాన్ని పెంచాలని అధికారులకు మంత్రి సూచించారు. జూన్ మూడో వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్యాలయాల్లో స్లాట్ విధానం అమల్లోకి తేవాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగం పెంచేందుకు ఆధార్‌ఈ సంతకం ప్రవేశపెడతామన్నారు. నూతన విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న సిబ్బంది, అధికారులకు మంత్రి అభినందనలు తెలిపారు.

## సుల్తానకు శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డు




రాయపోల్, మే 1, సమయం న్యూస్ : తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించి పోరాడిన ఉద్యమకారులకు, వివిధ రంగాలలో ప్రజలకు నిస్వార్ధంగా సేవలందించిన సామాజిక కార్యకర్తలకు శ్రీకాంతా చారీ మెమోరియల్ అవార్డులు అందజేయడం జరిగిందని ఎమ్మెల్సీ మధుసూదన చారి, శ్రీకాంత్ చారి మాతృమూర్తి శంకరమ్మ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మదన్మోహన్, ఓయూ జేఏసీ చైర్మన్ దరువు అంజన్న అన్నారు. బుధవారం పెద్దబావి మల్లారెడ్డి ఫంక్షన్ హాల్, బడంగ్ పేట్, బాలాపూర్ హైదరాబాద్ లో శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ విముక్తి గురించి చేసిన పోరాట పటిమను గుర్తించి ఎంతో మంది ఉద్యమకారులు ఎన్నో త్యాగాలు చేశారని వారి త్యాగాలు వెలకట్టలేమని భావించి తెలంగాణ మలిదశ ఉద్యమంలో అసువులు బాసిన తొలి అమరవీరుడు శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డును తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో నింగి నేల మేము సైతం సంస్థ వారు తెలంగాణ ఉద్యమకారులకు, వివిధ రంగాలలో సేవలు అదించిన సామాజిక ఉద్యమకారులకు అందజేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 11 సంవత్సరాలు గడిచిన అమరవీరులకు, నిజమైన ఉద్యమకారులకు గుర్తింపు లేదన్నారు. త్యాగాల పునాదుల మీద ఏర్పడిన రాష్ట్రంలో ఎంతో మంది నాయకులు అధికారంలోకి వచ్చి పదవులు అనుభవిస్తున్నారు. శ్రీకాంతాచారి మాతృమూర్తి శంకరమ్మకు ఎన్నో హామీలను ఇచ్చి తీవ్ర అన్యాయం చేశారన్నారు. అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ కు శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డును అందజేశారు. అనంతరం సుల్తాన ఉమర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు వివిధ రంగాలలో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న సామాజిక కార్యకర్తలకు నింగి నేల మేము సైతం సంస్థ వారు అందజేసిన శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డు మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఈ అవార్డును అందజేసిన నింగి నేల మేము సైతం సంస్థ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నింగి నేల మేము సైతం ప్రతినిధులు కుందరం గణేష్‌చారి, కృష్ణమ చారి, విష్ణుకిశోర్, వెంకట చారి, కానిస్టేబుల్ శ్రీనివాస్, కళాకారులు బాలు, హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి పాలాభిషేకం



అంబర్ పేట, మే, 1 (సమయం న్యూస్) : నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తూ బిజెపి పార్టీ అంబర్ పేట నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ మైలారం రాజు ఆధ్వర్యంలో ఆలీ కేఫ్ చౌరస్తాలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మైలారం రాజు మాట్లాడుతూ రానున్న జనాభా లెక్కల్లో భాగంగా కులగణనను చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ ఆమోదించిందన్నారు. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా వెనుకబడిన వర్గాల సామాజిక, ఆర్థిక స్థితిగతులను అర్థం చేసుకునేందుకు దోహదపడుతుంది అని అన్నారు. సమగ్ర అభివృద్ధి కోసం లక్ష్యమైన విధానాలను రూపొందించేందుకు ఇది మార్గం వేస్తుందన్నారు. ఇంత గొప్ప, సమానత్వాన్ని నెలకొల్పే నిర్ణయానికి గాను మోదీ జీ దూర దృష్టికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.

# 40 లక్షల నిధులతో రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్







కూకట్‌పల్లి, మేడ్చల్ మల్కాజిగిరి, మే 1 సమయం న్యూస్ : ఫతేనగర్ డివిజన్ పరిధిలోని దిన్ దయాన్ నగర్ బస్తీలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్న గారి సహకారంతో 40 లక్షల జిహెచ్ఎంసి నిధులతో రోడ్డు పనులను స్థానిక నాయకులతో ప్రజలతో కలిసి ప్రారంభించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ గారు కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాకాలం వచ్చిందంటే డివిజన్లో మొదటగా మునిగిపోయే ప్రాంతం దీన్ దయా నగర్ బస్తి ఉండేది అలాంటి సమస్యను స్థానికులతో చర్చించి అధికారుల సమన్వయంతో రోడ్డు హైటును మొరం ద్వారా 4 ఫీట్ల ఎత్తు పెంచి గృహాలు మునగకుంట చర్యలు చేపట్టడం జరిగింది తధనతరం ప్రధాన రోడ్డు వేయడం జరిగింది ఇప్పుడు వీధులలో ఉన్న మూడు నాలుగు ఫీట్ల గల్లీలలో కూడా రోడ్లు పూర్తయినట్టు అయితే దీందాయాల్ నగర్ లో మొత్తం మౌలిక వసతులు పూర్తి చేసుకున్న ప్రాంతంగా ఉంటుంది అదేవిధంగా నాల రిటర్నింగ్ వాల్ పనులకు కూడా నిధులు కూడా మంజూరైనందున ఒకసారి నాలా పరివాహక ప్రాంతం వెంబడి ఉన్న ప్రజలతో సమావేశం అయ్యాక నాల రిటర్నింగ్ వాలు పనులు కూడా ప్రారంభిస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫతే నాగర్ డివిజన్ సోషల్ మీడియా అధ్యక్షులు పోచారం అశోక్ కుమార్ బస్తీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కార్యదర్శి ప్రసాద్ మాజీ అధ్యక్షులు,c. సతీష్, కాసుల మహేందర్, సురేందర్, శివ యాదవ్, లక్ష్మణ్, రాజేశ్, రాజేష్ రెడ్డి ఇంకా బస్తీ వాసులు పాల్గొన్నారు



# అంబర్ పేట నియోజకవర్గం లో షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలేరు

అంబర్ పేట, మే 1(సమయం న్యూస్) : అంబర్ పేట నియోజకవర్గంలో షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ చెక్కులు పంపిణీ చేశారు. 11 మంది లబ్ధిదారులకు 100116/ రూపాయల చొప్పున 1101276/ లక్షల రూపాయల షాదీ ముబారక్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ .హిమాయత్ నగర్ మండల కార్యాలయంలో కచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమ రమేష్ యాదవ్, ఎమ్మార్వో సంధ్య రాణి తో కలసి 11 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్ చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదార్లు, వారి కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ నిర్మాణంలో ప్రతీ కార్మికుడి కష్టం, చెమట చుక్కలు ఉన్నాయి

**: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

కుత్బుల్లాపూర్ మే1 సమయం న్యూస్ : ఈరోజు మేడే కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని ఈస్ట్ కోస్ట్ మాగ్నెట్స్ ప్రైవేట్ లిమిటెడ్, వసుధ ఫార్మా, ఆంధ్ర పాలిమర్స్ పరిశ్రమలలో నిర్వహించిన వేడుకలకు కార్మిక నాయకులు, స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ విప్ కెపి.వివేకానంద్ గారు ముఖ్యఅతిథిగా హాజరై కార్మిక విభాగం జెండాను ఎగురవేసి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దేశ నిర్మాణంలో ప్రతీ కార్మికుడి కష్టం, చెమట చుక్కలు ఉన్నాయని, కార్మికుల ద్వారానే దేశ ప్రగతి సాధ్యమని అన్నారు.

**ఈస్ట్ కోస్ట్ మాగ్నెట్స్ ప్రైవేట్ లిమిటెడ్..**

ఈస్ట్ కోస్ట్ మాగ్నెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నందు నిర్వహించిన వేడుకల్లో యూనియన్ సెక్రటరీ ఎం.శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులు డి.అశోక్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రసంజిత్ మండల్, జాయింట్ సెక్రటరీ దుర్గా ప్రసాద్ పాల్గొని ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించారు.

**వసుధ ఫార్మా యూనిట్ -1 లో.**

వసుధ ఫార్మా యూనిట్ 1 లో నిర్వహించిన మే వేడుకల్లో కార్మిక నాయకులు, స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ విప్ కెపి.వివేకానంద్ గారు ముఖ్యఅతిథిగా హాజరై కార్మిక జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ మోహన్ కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రవీణ్, ట్రెజరర్ సత్యనారాయణ రాజు లు పాల్గొని ముఖ్య అతిథులను సత్కరించారు.

**ఆంధ్ర పాలిమర్స్ లో...**

ఆంధ్రా పాలిమర్స్ నందు నిర్వహించిన మే వేడుకల్లో యూనియన్ అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ విప్ కెపి.వివేకానంద్ గారు ముఖ్యఅతిథిగా హాజరై యూనియన్ కార్మిక జెండాను ఎగురవేశారు. ఈ వేడుకల్లో ప్రధాన కార్యదర్శి డి.రసూల్, ఉపాధ్యక్షులు డిఎంసి రమేష్, జాయింట్ సెక్రటరీ పి.రవి కిరణ్, ఆర్గనైజర్ డి. జోగ రావు, ట్రెజరర్ ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొనగా స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ విప్ కెపి.వివేకానంద్ గారు కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, సూరారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, యేసు, నదీమ్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.











# మే డే 139వ దినోత్సవం సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు

ఎడపల్లి మండలం, మే 1, సమయం న్యూస్ : 139వ మే డే సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా మాస్ లైన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఎర్ర జెండా ఎగరవేత కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పోచారం గ్రామంలో ప్రజాపంతా నాయకుడు కాషా రవి జెండా ఎగరవేశారు. జమ్లం గ్రామంలో శ్రీపతి మల్లేష్, అంబం గ్రామంలో సుదర్శన్, ఎడపల్లి గ్రామంలో గుమ్మల గంగాధర్ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ప్రజాపంతా నేతలు కాషా రవి, శ్రీపతి మల్లేష్, సుదర్శన్, కొండ్ర లక్ష్మణ్, తోట నారాయణ, వి. కిరణ్, కె. హనుమాన్లు, గోని చిన్న గంగారం, గైని లక్ష్మయ్య, ఐపోయారు వెంకటేష్ పాల్గొన్నారు. కార్మికుల హక్కుల కోసం నిర్వహించిన మే డే కార్యక్రమాల్లో గ్రామ పంచాయతీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, ఇతర వర్గాల కార్మికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజాపంతా నాయకులు మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

# మే డే సందర్భంగా కార్మిక హక్కుల కోసం ఐఎఫ్టియు ఉద్యమం

**: చికాగో పోరాట స్ఫూర్తితో ముందుకు**

బోధన్ పట్టణం, మే 1, సమయం న్యూస్ : ప్రపంచ కార్మిక వర్గ పోరాట దినం - మే డే సందర్భంగా నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఐఎఫ్టియు కార్యాలయంలో గురువారం రోజున ఎర్ర జెండా ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు పుట్ట వరదయ్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పుట్ట వరదయ్య మాట్లాడుతూ, 139 సంవత్సరాల క్రితం అమెరికా చికాగోలో జరిగిన కార్మిక పోరాటం 8 గంటల పని దినానికి మార్గం వేసిందని అన్నారు. వేలాది మంది కార్మికులు ఉద్యమించగా, అధికారుల కాల్పులతో పలువురు అమరవీరులయ్యారన్నారు. అయితే ఆ పోరాటం విజయవంతమై ప్రభుత్వాన్ని తలొగ్గి కార్మిక సంక్షేమ చట్టాలను అమలు చేయాల్సిన పరిస్థితికి తీసుకెళ్లిందని వివరించారు. ఎర్ర జెండా అనేది కార్మికుల రక్తపాతం నుంచి పుట్టిన పోరాట చిహ్నం అని, మే డే రోజున ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు దీన్ని ఎగురవేస్తారని తెలిపారు. నేటి రోజుల్లో కార్మిక హక్కులు బూర్జువా ప్రభుత్వాల వల్ల హరించబడుతున్నాయని విమర్శించారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం, కార్మికులపై తీవ్ర అన్యాయమన్నారు. అలాగే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, కార్మికుల కనీస వేతనం 26,000 రూపాయలు అమలు చేయకపోవడాన్ని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. ఈ కార్యక్రమానికి ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి టీ. సాయిలు అధ్యక్షత వహించగా, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు పేట సాయిలు గీత కార్మిక సంఘం అధ్యక్షుడు శంకర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి అలాల్ సాయ గౌడ్, ఐఎఫ్టియు ఏరియా నాయకులు లక్ష్మణ్ గౌడ్ సాయ గౌడ్, పి వై ఎల్ జిల్లా నాయకులు మేకల వినోద్, పలువురు కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# రాజీవ్ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

* ప్రతి రైతు వ్యవసాయ భూమిలో ఫామ్ పౌండ్ కచ్చితంగా ఏర్పాటు చేయాలి
* ప్రతినెల మొదటి మూడవ శుక్రవారం డ్రైడే నిర్వహించాలి
* నెలాఖరుకల్లా ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేయాలి
* ప్రతి మండలానికి ఒక ఇటుక తయారీ యూనిట్
* పెండింగ్ రేషన్ కార్డులు దరఖాస్తులను వారంలోగా పరిష్కరించాలి
* త్రాగునీటి సరఫరాలో సమస్యలను పరిష్కరించాలి
* అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే1 (సమయం న్యూస్): రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా వ్యాప్తంగా పురోగతిలో ఉన్న పలు కార్యక్రమాలు మే కార్యాచరణపై జిల్లా వ్యాప్తంగా ఉన్న జిల్లా అధికారులు తాసిల్దారులు ఎంపీడీవోలు ఏపిఎంలు పంచాయతీ సెక్రటరీలు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా భూగర్భ జలాల అభివృద్ధి కోసం ప్రభుత్వ ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు అంగన్వాడి సెంటర్లు ప్రభుత్వ పాఠశాలలు వసతి గృహాలు ఆసుపత్రులు రహదారుల వెంట ఇంకుడు గుంతల నిర్మాణం రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు విస్తృతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలో బోరు ద్వారా వ్యవసాయం చేస్తున్న రైతుల జాబితాను తయారు చేయాలన్నారు. తద్వారా బోరు ద్వారా వ్యవసాయం చేసే ప్రతి రైతు వ్యవసాయ క్షేత్రంలో ఫామ్ పౌండ్ నిర్మాణం కచ్చితంగా ఏర్పాటు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఫామ్ పౌండ్ నిర్మాణాల ద్వారా భూగర్భ జలాల అభివృద్ధితోపాటు చేపల పెంపకం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అన్నారు. నిర్మించిన ప్రతి ఇంకుడు గుంతలు ఫామ్ పౌండ్ వివరాలను జల్ సెం చెయ్ జెన్ భాగీ దారి పథకంలో భాగంగా ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ అధికారులు గ్రామాల్లో పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రజల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ప్రతినెల మొదటి మూడవ శుక్రవారం డ్రైడే నిర్వహించాలన్నారు. వ్యర్థ నిర్వహణలో భాగంగా జిల్లాలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్లు ఇల్లందు చుంచుపల్లి అశ్వరావుపేట మణుగూరులో స్థాపనకు ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. త్రాగునీటి సరఫరాలో తలెత్తే సమస్యలను త్వరితగతను పూర్తి చేయాలని త్రాగునీటి సరఫరా ఇబ్బందులు తలెత్తినప్పుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు సరఫరా చేపట్టాలని సూచించారు. 202526 ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ పథకం లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా వంద రోజుల పని దినాలు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో పడుతున్న ఫామ్ పౌండ్స్ రోడ్డు ఫార్మేషన్ ట్రెంచ్ వర్కులు పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ భూముల్లో ఫామ్ పౌండ్స్ ఉచితంగా ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తున్నామని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. మే చివరి నాటికి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అందరికీ ఏకరూప దుస్తులకు తయారీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
www.samayamdaily.net





## బ్రోచర్ను ఆవిష్కరించిన కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 1 (సమయం న్యూస్): మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ముద్రించినటువంటి స్కూల్ అడ్మిషన్స్ కొరకు సంబంధిత బ్రోచర్ను గురువారం ఐడిఓసి కార్యాలయంలో కలెక్టర్ జితేష్ పాటిల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు సూచనలు చేశారు. బ్రోచర్ను మైనార్టీ మత పెద్దల మధ్యను మసీదుల వద్దను ప్రదర్శించి మైనార్టీ స్కూల్స్ ద్వారా అందిస్తున్నటువంటి శ్రేష్టమైనటువంటి విద్యను మైనార్టీ విద్యార్థులు అందరూ కూడా సద్వినియోగం చేసుకునే విధంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధికారి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.



## వేసవి వాలీబాల్ శిక్షణ ప్రారంభం

రాయపోల్ఎ, ప్రిల్ 01 : రాయపోల్ మండల కేంద్రంలో యువజన క్రీడ సమస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని పాత హై స్కూల్ గ్రౌండ్ లో వేసవి వాలీబాల్ శిక్షణ క్రీడా శిబిరాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్తు గారి కృష్ణారెడ్డి యువకులతో కలిసి ప్రారంభించారు. క్రీడాకారులు జిల్లా యువజన రాయపోల్ క్రీడా ప్రాంగణంలో ఉచిత వాలీబాల్ వేసవి శిక్షణను ప్రారంభించడం జరిగినది అని కోచ్ కనకయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ నెలరోజుల పాటు జరిగే శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు... చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో దోహదపడతాయని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగిందని ఈ శిక్షణ శిబిరం విజ యవంతంగా నిర్వహించడానికి గ్రామానికి చెందినటువంటి సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు ఎల్లప్పుడూ తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలపడం జరిగింది.



## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్

అంబర్ పేట, మే,1 (సమయం న్యూస్) : అంబర్ పేట్ డివిజన్ లోని ఏంసిహెచ్ కాలనీలో గల ప్రభుత్వ ఆసుపత్రినీ ఆకస్మికంగా పరిశీలించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆసుపత్రిలో డెలివరీ పేషెంట్స్ కి అందుతున్నటువంటి వైద్య సేవలను పరిశీలించారు, డయాలసిస్ సెంటర్లో డయాలసిస్ బాధితులకు అందుతున్నటువంటి సేవలను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పేషెంట్స్ పట్ల డాక్టర్లు,నర్సులు అందిస్తున్నటువంటి వైద్య సేవలు చాలా మెరుగ్గా ఉన్నాయని,డయాలసిస్ సెంటర్లో రోజుకు 10 నుండి 15 మంది బాధితులకు సేవలు అందుతున్నాయని,గత నెలలో 25 డెలివరీస్ చేశారని,డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ దాక్షాయిని ని అభినందించారు. గత నాలుగైదు రోజులుగా వాటర్ బోర్ పాడైపోవడంతో డాక్టర్ దాక్షాయిని వాటర్ ట్యాంకర్లతో నీటిని నింపిస్తూ డయాలసిస్ పేషెంట్లకు ఇబ్బంది కలగకుండా చూస్తున్నారని,రేపటి లోగా నూతన పవర్ బోర్ ఏర్పాటు చేస్తున్నామని డాక్టర్ గారు తెలియజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రంగు సతీష్ గౌడ్,అంబర్ పెట్ డివిజన్ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్, తిరుపతి, యూసుఫ్ బాబా, సూరజ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## మేడే శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్ పేట మే 1 (సమయం న్యూస్): అంబర్ పేట నియోజకవర్గం లో వివిధ ప్రాంతాల్లో జరిగిన మేడే ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బాగ్ అంబర్ పేట డివిజన్ రెడ్ బిల్డింగ్ చౌరస్తా బి.ఆర్.ఎస్. టి.యు.వి యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన మేడే కార్యక్రమంలో పాల్గొని కార్మిక సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా డివిజన్ అధ్యక్షులు చంద్ర మోహన్ మరియు యూనియన్ అధ్యక్షులు, కార్మికులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ పై 'అఖిల్' మార్క్

ఆదిలాబాద్ ఎస్పీగా వచ్చీ రాగానే అఖిల్ మహాజన్ తనదైన మార్క్ చూపిస్తున్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు కఠినంగా వ్యవహరిస్తున్నారు. రౌడీయిజంపై ఉక్కుపాదం మోపుతున్నారు. సోషల్ మీడియాపై ప్రత్యేక దృష్టి పెట్టి.. ఎక్స్ట్రాలు చేసిన వారికి కౌన్సిలింగులు ఇప్పిస్తున్నారు. వార్నింగులు ఇస్తూ.. వినకుంటే కటకటాలే అని హెచ్చరిస్తున్నారు. నేరాల నియంత్రణకు నెలన్నర రోజుల్లోనే తనదైన శైలిలో అఖిల్ మహాజన్ వ్యవహరించగా.. ఇప్పుడు సత్ఫలితాలు కనిపిస్తున్నాయి. రౌడీల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. సోషల్ మీడియాలో పోకిరీల ఆగడాలూ తగ్గిపోయాయి. దొంగలూ దాక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మున్ముందు లా అండ్ ఆర్డర్ లో ఆదిలాబాద్ జిల్లా ఫస్ట్ ప్లేస్ లో నిలిచే చాన్స్ ఉంది.

**సోషల్ మీడియాపై నజర్.. కేసులు**

ఆదిలాబాద్ జిల్లాపై పాలకులు ప్రత్యేక దృష్టి సారించారు. కొత్త మండలాల ఏర్పాటుతోపాటు పట్టణాన్ని విస్తరిస్తున్నారు. ఈ నేపథ్యంలో అభివృద్ధిలో వేగం పెరుగుతున్నది. బిజినెస్, రియల్ ఎస్టేట్ లోనూ గ్రోత్ కనిపిస్తున్నది. అయితే మరోవైపు అదే స్థాయిలో నేరాలు కనిపిస్తున్నాయి. దొంగతనాలు, చైన్ స్నాచింగ్, మోసం చేసే ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చీ రాగానే శాంతిభద్రతల పరిరక్షణపై అఖిలేష్ మహాజన్ దృష్టిపెట్టారు. జిల్లా ప్రజలకు భరోసా కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. ముందుగా రౌడీయిజాన్ని అంతం చేయాలని ప్రతిన బూనినట్టు కనిపిస్తున్నారు. సోషల్ మీడియాపై స్పెషల్ నజర్ పెట్టి.. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిని గుర్తించారు. అనంతరం నోట్లో కత్తులు పెట్టుకొని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన షేక్ సలీం అలియాస్ కైంచీ సలీంను అదుపులోకి తీసుకున్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని క్రాంతినగర్ లో జరిగిన హత్య కేసులో నిందితులకు అనుకూలంగా, అభ్యంతరక పోస్టులు పెట్టిన కొత్తూరి సాయివర్ధన్, కావలే ఆశిష్, కొచ్చాడే నీలేశ్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. తల్వార్లతో ఫొటోలు దిగి వాట్సాప్ స్టేటస్ పెటుకున్న వెంకట్, నరేశ్ పై కేసు నమోదు చేశారు.

**కౌన్సెలింగులు.. వార్నింగులు..**

రౌడీయిజాన్ని అంతం చేయడానికి గతంలో ఎన్నడూ లేనివిధంగా అఖిల్ మహాజన్ వ్యవహరిస్తున్నారు. ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సబ్ డివిజనల్ పరిధిలోని రౌడీషీటర్లతో రౌడీ మేళా సమావేశం నిర్వహించి వార్నింగ్ ఇచ్చారు. జనాలను బెదిరించడం, డబ్బులు వసూలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఎక్స్ట్రాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరికలు జారీ చేశారు. ఈ ఏడాది జిల్లాలో దాదాపు 1750 కేసులు నమోదు అయ్యాయని, అనుమానాస్పదమైన, సంశయించబడిన వారూ 746 మంది, క్రమశిక్షణ లేని, నేర చరిత్ర కలిగిన 205 వ్యక్తులుగా పోలీసులు గుర్తించారు. అయితే జిల్లా కేంద్రం, పట్టణ పరిసర ప్రాంతాల్లో నేర చరిత్ర కలిగిన, అనుమానితులు కలిపి దాదాపు 385 వ్యక్తులు ఉన్నట్లు సమాచారం. అయితే నిందితులు ఇప్పటికైనా తమ ప్రవర్తన మార్చుకోకపోతే పీడీ యాక్ట్ లు సైతం నమోదు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. మరోవైపు సత్ప్రవర్తన కలిగి ఉంటే రౌడీషీట్లు తొలగిస్తామని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హామీ సైతం ఇచ్చారు.

**శిక్షలు పడేలా.. కేసులు నమోదు**

చేయడమే కాకుండా.. నిందితులకు కోర్టుల్లో శిక్షలు పడే విధంగా సాక్ష్యాల సేకరణ, ఎఫ్ఐఆర్, చార్జిషీట్ దాఖలు, న్యాయస్థానాల్లో వ్యవహరించాల్సిన తీరుపై వ్యవహరించాల్సిన తీరుపై కోర్టు డ్యూటీ, పోలీసు అధికారులకు ఎస్పీ సూచనలు చేస్తున్నారు. సాంకేతిక, వైద్య ఆధారాలను ఎలా సేకరించాలో, ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో వివరిస్తున్నారు. సాక్ష్యుల నుంచి ఎలా వివరాలు సేకరించి, నమోదు చేయాలో చెబుతున్నారు.

**సైబర్ క్రైమ్స్ ను నియంత్రించేలా..**

సైబర్ క్రైమ్స్ ను నియంత్రించడానికి సైతం ఎస్పీ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. వచ్చీ రాగానే ఆదిలాబాద్‌లో తిరుగుతున్న బిహార్లోని కతిహార్ జిల్లాకు చెందిన ఐదుగురిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేయించారు. వారి నుంచి 2,125 పాత మొబైళ్లు, 107 సిమ్‌కార్డులు, 600 మొబైల్ బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు మంగళవారం ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. పాత ఫోన్ల ద్వారా చాలా మంది సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, ఆ ఫోన్లను తెలియని వారికి అమ్మొద్దని సూచించారు. అంతేకాకుండా సైబర్ నేరాల నుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.



ఫిరోజ్ ఖాన్
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్, 9640466464

# శ్రీ వైష్ణవి ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థుల అపూర్వ విజయం

## SSC పరీక్షల్లోనూ 100% ఉత్తీర్ణత

అంబర్ పేట,మే,1 (సమయం న్యూస్) : రామచంద్రాపురం మండలం, సంగారెడ్డి జిల్లా బీరంగూడ శిరిడి సాయి కాలనిలో గల శ్రీ వైష్ణవి ఒలింపియాడ్ స్కూల్ మరోసారి అద్భుతమైన ఫలితాలు సాధించింది. బుధవారం విడుదలైన పదవ తరగతి (SSC) పరీక్షల్లో పాఠశాల విద్యార్థులందరూ 100 శాతం ఉత్తీర్ణత సాధించి తమ సత్తా చాటారు. ముఖ్యంగా, పాఠశాలలోని 27 మంది విద్యార్థులు 500 పైన మార్కులు సాధించడం విశేషం. డి.వైష్ణవి అనే విద్యార్థిని అత్యధికంగా 600 మార్కులకు గాను 574 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. దీంతో పాఠశాలలో సంబరాల వాతావరణం నెలకొంది. ఈ అపూర్వ విజయం విద్యార్థుల యొక్క నిరంతర శ్రమ, పట్టుదల మరియు అంకితభావానికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన



ప్రత్యేక అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సోనుకుమార్ యాదవ్ విద్యార్థుల ఉత్తమ ఫలితాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ఘన విజయం కేవలం విద్యార్థుల యొక్క అవిరళ కృషి ఫలితమే కాకుండా, ఉపాధ్యాయుల యొక్క నిరంతర ప్రోత్సాహం మరియు వారి యొక్క అంకిత భావానికి కూడా తార్కాణమని కరస్పాండెంట్ బి.సుషిల్ వర్మ పేర్కొన్నారు. శ్రీ వైష్ణవి ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థుల యొక్క బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారికి అత్యుత్తమమైన, నాణ్యమైన విద్యను అందించడమే ఈ అపూర్వ విజయానికి ప్రధాన కారణమని ప్రిన్సిపాల్ సోను కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. అంతేకాకుండా, అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థుల తల్లిదండ్రులను, అలాగే ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరినీ పాఠశాల డైరెక్టర్ శ్రీమతి హరిప్రియ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల యొక్క అకుంఠిత దీక్ష, అలుపెరగని కఠోర శ్రమ మరియు వారి యొక్క బలమైన పట్టుదలే ఈ అద్భుతమైన విజయాన్ని సాధ్యం చేసిందని ఆమె గర్వంగా తెలిపారు. ఈ ప్రత్యేక అభినందన కార్యక్రమంలో శ్రీ వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ శ్రీమతి హరిప్రియ, కరస్పాండెంట్ శ్రీ సుషిల్ వర్మ గారు, ప్రిన్సిపల్ శ్రీ సోనుకుమార్ యాదవ్ గారు, ఇన్చార్జి శ్రీమతి మేఘన, పాఠశాలలోని ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులందరూ కలిసి విద్యార్థుల యొక్క ప్రకాశవంతమైన భవిష్యత్తును ఆకాంక్షించారు. ఇదే స్ఫూర్తితో రాబోయే విద్యా సంవత్సరాల్లోనూ విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

## స్టాండింగ్ కమిటీలో 9 అంశాలకు

# రెండు టేబుల్ ఐటమ్ లకు కమిటీ ఆమోదం

హైదరాబాద్, మే 01: నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం 2వ స్టాండింగ్ కమిటీ సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం లో జరిగింది. జీహెచ్ఎంసీలో వివిధ రహదారుల విస్తరణకు కార్పొరేషన్ ద్వారా సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం తెలిపింది. కమిటీ సమావేశంలో 9 అంశాలు, 2 టేబుల్ ఐటమ్ లకు సభ్యులు ఆమోదించినట్లు మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... స్టాండింగ్ కమిటీ పాలసీ నిర్ణయాల కమిటీ అన్నారు. జీహెచ్ఎంసీ ఆదాయ వనరుల పెంపుపై దృష్టి సారించాలన్నారు. అడిషనల్, జోనల్ కమిషనర్లు ఆయా విభాగాలకు సంబంధించిన టెండర్లు తదితర నిర్ణయ లన్నింటిని స్టాండింగ్ కమిటీలో ఆమోదం పొందిన తర్వాతే చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**స్టాండింగ్ కమిటీలో ఆమోదించిన అంశాలు:**

1. కృష్ణ డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేస్2 మెయిన్ రింగ్ 1 మాన్యుఫ్యాక్చర్ సప్లై, డెలివరీ బండ్లగూడ క్రాస్ రోడ్డు నఫీస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నుండి రాయల్ స్టీల్ ట్రేడర్స్ వరకు పైప్ లైన్ మార్చుటకు, బండ్లగూడ హౌసింగ్ కాలనీ నుండి ఎర్రగుంట వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణం, యుటిలిటీ మార్చడానికి రూ. 2.12 కోట్లకు పరిపాలన మంజూరికి కమిటీ ఆమోదం.
2. గోపన్పల్లి విలేజ్లో రాంకీ ఫౌండేషన్ కు CSR కింద అన్ని సౌకర్యాలతో జంతు సంరక్షణ కేంద్రం నిర్మాణం & నిర్వహణ కోసం ఇప్పటికే కేటాయించిన 4,350 గజాల స్థలాన్ని M/s, ఆల్ ఫర్ యానిమల్స్ ఫౌండేషన్కు వారి నిధులతో అవసరమైన పరికరాలను అమర్చడం, వైద్య సదుపాయాల నిర్వహణ కొరకు (25) సంవత్సరాల కాలానికి నామమాత్రపు రుసుం తో లీజుకు అనుమతిస్తూ కమిటీ ఆమోదం.
3. డబీర్ పుర పోలీస్ స్టేషన్ నుండి నాగబౌలి జంక్షన్ వరకు ప్రతిపాదిత 40 అడుగుల రోడ్డు విస్తరణ, సీసీ రోడ్డు ఏర్పాటుకు రూ. 5.10 కోట్ల అంచనా వ్యయానికి పరిపాలన మంజూరికి కార్పొరేషన్ కు సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం.
4. రోడ్డు నెం. 36 వద్ద సుమారు 4 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో బాంబో పార్కు అభివృద్ధి, నిర్వహణ, 5373 చదరపు మీటర్ల విస్తీర్ణంలో జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ పార్కును సి.ఎస్.ఆర్ కింద అభివృద్ధి, నిర్వహణకు అపోలో హాస్పిటల్ ఎంటర్ప్రైజెస్ లిమిటెడ్ వారికి మూడు సంవత్సరాల కాలానికి ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ ఎం.ఓ.యు చేయుటకు కమిటీ ఆమోదం.



5. రోడ్ డెవలప్మెంట్ ప్లాన్ కింద తోపు ఖానా మజీద్ నుండి ఉస్మాన్ గంజ్ వరకు ప్రతిపాదిత 18 మీటర్ల రోడ్డు వెడల్పు నకు 43 ఆస్తుల సేకరణ కు కార్పొరేషన్ కు సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం.
6. రోడ్ డెవలప్మెంట్ ప్లాన్ లో భాగంగా గోషామహల్ నుండి ఉస్మాన్ గంజ్ వరకు ప్రతిపాదిత రహదారి విస్తరణ కోసం 19 ఆస్తుల సేకరణ కు కార్పొరేషన్ కు సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం.
7. రోడ్ డెవలప్మెంట్ ప్లాన్ లో భాగంగా పోలీస్ ల్యాండ్ నార్త్ వెస్ట్ కార్నర్ నుండి దారుసలాం రహదారి వరకు, మాలకుంట రోడ్డు నుండి ఓల్డ్ తోపు ఖానా రోడ్ వరకు రోడ్డు విస్తరణ కోసం 112 ఆస్తుల సేకరణ కు కార్పొరేషన్ కు సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం.
8. బొడెకి కబార్ నుండి బేగం బజార్ వరకు 12 మీటర్లు, 18 మీటర్ల రహదారి విస్తరణకు, రహదారి వెడల్పును 12 మీటర్ల నుండి 18 మీటర్లకు, 200 మీటర్ల పొడవు పెంచుటకు ప్రభుత్వానికి తెలియజేస్తూ 95 ఆస్తుల సేకరణకు కార్పొరేషన్ కు సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం.
9. ఖాజాగూడ జంక్షన్, ఐఐటి జంక్షన్, సైబరాబాద్ సిపి ఆఫీస్ గచ్చిబౌలి వరకు 215 అడుగుల రహదారి విస్తరణ, అభివృద్ధి చేయడం, అట్టి జంక్షన్లలో మల్టీలెవల్ ఫ్లైఓవర్లు, గ్రేడ్ సపరేటర్ల నిర్మాణం, అంజయ్య నగర్ నుండి రాంకీ టవర్ రోడ్డు వరకు 150 అడుగల రహదారి విస్తరణ అభివృద్ధికి రూ. 749 కోట్ల ప్రాజెక్ట్ నకు ఇ.పి.సి కింద టెండర్లు పిలవడానికి కార్పొరేషన్ ఆమోదం, అనుమతి కోసం కమిటీ ఆమోదం.



# శ్రామికవర్గాన్ని రక్షించేది ఎర్ర జెండానే

* ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ మేడే
* చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక కర్షకులు రాజ్యాధికారంకోసం పోరాడాలి
* కమ్యూనిస్టులు బలపడితేనే పేదవర్గాలకు న్యాయం
* సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
* కొత్తగూడెంలో రెపరెపలాడిన 'అరుణ పతాక'
* సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు
* అరుణమయమైన కొత్తగూడెం పురవీధుల
* 283 కేంద్రాల్లో ఎగిరిన ఎర్రజెండా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 1(సమయం న్యూస్): కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కార్మిక క్షేత్రాలు కార్మిక వాడలు ఉద్యోగ క్షేత్రాలు బస్తీలు గ్రామాల్లో ఎర్రజెండా రెపరెపలాడింది. సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాలు, ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల



ఆధ్వర్యంలో గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా 283 కేంద్రాల్లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయాలు, విద్యానగర్ బైపాస్ రోడ్డు, గ్రామ పంచాయతి కార్యాలయం ఆటో హమాలీ సింగరేణి ప్రధాన కార్యాలయం రైతుబజార్ భవన నిర్మాణ కార్మికుల అడ్డా తదితర ప్రధాన సెంటర్లలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మేడే జెండాను ఆవిష్కరించారు, చికాగో అమరవీరులకు నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ మేడే అని అన్నారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనివిధానం కోసం జరిగిన సమ్మె సందర్భంగా పాలకులు యాజమాన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంతో తడిసిందే ఈ ఎర్రజెండా అని పేర్కొన్నారు. వారి అమరత్వంతోనే ఎనిమిది గంటల పనివిధానంతోపాటు అనేక కార్మిక చట్టాలు హక్కులు ఏర్పడ్డాయని చికాగో అమరుల స్ఫూర్తితో భారతదేశంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఉద్యమాలకు దిగిరాక తప్పలేదన్నారు. బ్రిటీష్‌రాజ్యంలో ఆ తర్వాత స్వతంత్ర భారతంలో పోరాడి త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను ఏకమొత్తంగా బిజెపి ప్రభుత్వం రద్దు చేసే కుట్రలకు పాల్పడుతోందని విమర్శించారు. చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక ఉద్యోగ ప్రజా రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు రవాణా టెలికాం రైల్వే బ్యాంకులు ఎల్‌ఐసి రక్షణ రంగం ఇస్రో లాంటి తదితర ప్రభుత్వరంగ సంస్థలను కూడా ఆదాని అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అప్పణంగా కట్టబెట్టిందని విమర్శించారు. ప్రజల కోసం కాకుండా ఆర్థిక బకాసురులకు ఆర్థిక నేరగాళ్ళగా మోడీ ప్రభుత్వం కొమ్ముకాస్తోందని ఆరోపించారు. కులాలు మతాలు ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బంగడుకుంటుందేతప్ప దేశ ప్రజలకు మోడీ ప్రభుత్వం చేసింది శూన్యమని అన్నారు. రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని అంతం చేసేలా బిజెపి వ్యవహరిస్తోందని దీన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని సామ్రాజ్యవాద శక్తుల చేతిలో మగ్గుతున్న శ్రమకవర్గాన్ని రక్షించేది ఎర్ర జెండానేని అన్నారు. 139వ మేడే స్ఫూర్తితో ప్రజాస్వామ్య రక్షణ కార్మిక హక్కులు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే పోరాటాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, జి.వీరాస్వామి, జి నగేష్, కందుల భాస్కర్, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, పొలమూరి శ్రీనివాస్, దీటి లక్ష్మీపతి, బానోత్ గోవిందు, వంగ వెంకట్, అహీమ్, రమణమూర్తి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, మాచర్ల శ్రీనివాస్, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, ధర్మరాజు, యూసుఫ్, శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, లక్ష్మి, ధనలక్ష్మి, సత్యనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## 139వ మేడే సందర్భంగా బోధన్‌లో రైతు సంఘాల నుంచి పోరాట సంకల్పం

బోధన్ పట్టణం, మే 1, సమయం న్యూస్ : 139వ ప్రపంచ కార్మిక దినోత్సవం - మేడే సందర్భంగా నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని పెద్ద పోస్ట్ ఆఫీస్ వద్ద అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్య క్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు పడాల శంకర్ ఎర్రజెండాను ఎగరవే శారు. ఈ సందర్భంగా పడాల శం కర్ మాట్లాడుతూ, నాటి చికాగో కార్మికుల పోరాట స్ఫూర్తితో నేటి రైతు సమస్యల పరిష్కారం కోసం పోరాటం అవసరమన్నారు. దేశానికి అన్నం పెడుతున్న రైతు, తనకే అన్నం దొరకకుండా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి పాలకుల వైఫ ల్యాన్ని చూపుతోందని తీవ్రంగా విమ ర్శించారు. స్వామినాథన్ కమిటీ సిఫా ర్సులను తక్షణమే అమలు చేయాలని, రైతు ఆత్మహత్యలకు చెక్ పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బుడ్డన్న, గంగారాం, సాయిలు, రాములు, జలయ, శంకర్, నాగేష్, పోశెట్టి, అలాగే ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నేతలు సీతారాం, సలీం తదితరులు పాల్గొన్నారు.



## మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం తమ హక్కుల కోసం పోరాటం చేయాలి

**: సిఐటియు - సిపిఐ(ఎం) బోధన్**

బోధన్ పట్టణం, మే 1, సమయం న్యూస్ : 139వ ప్రపంచ కార్మిక దినోత్సవం, మే డే సందర్భంగా నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో సిపిఐ(ఎం), సిఐటియు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. నిజాం షుగర్ ఫ్యాక్టరీ, బోధన్ మున్సిపాలిటీ, అంబేద్కర్ చౌరస్తా, గంజ్ రోడ్ తదితర ప్రదేశాల్లో ఎర్ర జెండాలు ఎగరవేయడమే కాక, పండ్ల పంపిణీ కూడా జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) బోధన్ ఏరియా కార్యదర్శి & సిఐటియు జిల్లా అధ్యక్షుడు జంబి శెట్టి శంకర్ గౌడ్ మాట్లాడుతూ, కార్మిక వర్గానికి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత లభించకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. పెట్టుబడిదారులకు మద్దతు ఇవ్వడం కోసం మోదీ ప్రభుత్వం కార్మికులపై పని భారం పెంచిందని విమర్శించారు. ప్రభుత్వ ఆస్తుల ప్రైవేటీకరణ, వేతనాలు లేక యువత నిరుద్యోగం, రైతులకు గిట్టుబాటు ధరల లేదు, మహిళలకు రక్షణ లేని పరిస్థితి - ఇవన్నీ దేశం సంక్షోభంలోకి వెళ్తున్న సంకేతాలని చెప్పారు. మోదీ ప్రభుత్వం దేశ భక్తి పేరుతో కార్మిక వర్గాన్ని దోచుకుంటూ, మతాల మధ్య చిచ్చు పెడుతోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్. కుమారస్వామి, బోధన్ కమిటీ సభ్యులు వై. గంగాధర్, ఎస్. గంగాధర్, దాసి గోపి, ప్రభాస్, దేవదాసు, సంజయ్, పార్వతి, మాధవి, లక్ష్మణ్, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో ఐక్య పోరాటాలు

* పన్నెండు గంటల పని విధానం రద్దుకై మరో చికాగో పోరాటానికి సిద్ధం కావాలి
* సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు
* కొత్తగూడెంలో ఘనంగా మేడే దినోత్సవం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 1 (సమయం న్యూస్): మేడే స్ఫూర్తితో కార్మిక కర్షక ఐక్య పోరాటాలు నిర్వహిస్తూ పన్నెండు గంటల పని విధానం రద్దుకై మరో చికాగో పోరాటానికి కార్మిక వర్గం సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా కొత్తగూడెంలో గురువారం జెండా ఆవిష్కరణ చేసి ప్రసంగించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షతన జరిగిన సభలో మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పద్దెనిమిది గంటల పని విధానానికి వ్యతిరేకంగా ఎనిమిది గంటల పని విధానం కావాలని నూట ముప్పై తొమ్మిది సంవత్సరాల క్రితం అమెరికా దేశం చికాగో నగరంలో కార్మికులు చేసిన గొప్ప పోరాటం అలాగే ఏడుగురు అమరవీరులు బలిదానం ఫలితంగా నేటి కార్మిక వర్గానికి హక్కులు చట్టాలు సాధించబడ్డాయని ఆయన తెలిపారు. నేడు కార్మికులు సాధించుకున్న హక్కులు నాటి అమరవీరుల పోరాట ఫలితమేనని పేర్కొన్నారు. ఆ పోరాట ఫలితమే ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని విధానం అమల్లోకి వచ్చిందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత పాలక



ప్రభుత్వాలు మేడే స్ఫూర్తికి విగాథం కలిగిస్తూ కార్మికులపై పని భారాన్ని మోపుతున్నారని విమర్శించారు. ఒకవైపు సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న క్రమంలో కార్మికుల శ్రమ తగ్గాలి కానీ దానికి విరుద్ధంగా కార్మికులను తగ్గిస్తున్నారని ఆయన ఆరోపించారు. కార్మికుల సంఖ్యను తగ్గించి తక్కువ మందిపై అదనపు భారం మోపుతున్నారని శ్రమకు తగ్గ వేతనం కూడా లభించడం లేదని పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉన్న నిరుద్యోగ సైన్యం అరకొర వేతనాల కోసం కూడా పనిచేయాల్సిన పరిస్థితి దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడుదారి సమాజం కార్మికులను ఐక్యం కాకుండా యూనియన్లు పెట్టుకునే హక్కుని కాలరాస్తూ సమ్మె హక్కుని కాలరాస్తూ నియంతృత్వం అవలంబిస్తుందని కార్మికులను శ్రమ దోపిడీ చేస్తుందని ఆయన ఆరోపించారు. పాలకవర్గాలు శ్రామిక వర్గాన్ని ఐక్యం కాకుండా కులం మతం పేరుతో విచ్ఛిన్నం చేస్తూ తమ దోపిడీ విధానాన్ని కొనసాగిస్తున్నారని ఇది కార్మిక వర్గం పసిగట్టి తిరగబడాల్సిన అవసరం ఏర్పడిందని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరిస్తూ నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి కార్మిక వర్గంపై తీవ్రమైన పనిభారాన్ని పెంచుతుందని ఆరోపించారు. ఏ కార్మిక వర్గం అయితే తమకు పద్దెనిమిది గంటల పని విధానం వద్దని పోరాటం చేశారు అదే కార్మిక వర్గంపై నేడు మోడీ ప్రభుత్వం 12 గంటల పని విధానాన్ని రుద్దుతోందని ఆయన విమర్శించారు. మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు వ్యవసాయ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా మేడే స్ఫూర్తితో కార్మిక కర్షక మైత్రితో ఐక్య పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆ పోరాటంలో భాగమే మే 20వ తేదీన జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచీకరణ నేపథ్యంలో పని భారం పెరుగుతుందని అన్నారు. కాంట్రాక్టు కార్మికులు పెరిగారనీ ఉపాధి కరువై నిరుద్యోగులవుతున్నారనీ అన్నారు. అభద్రతా భావం పెరిగిందనీ పనిగంటలు సమ్మె చేసే హక్కు పెన్షన్ తదితర హక్కుల్ని తొలగిస్తున్నాయనీ ఆరోపించారు. అమర వీరుల త్యాగాలు వృధా పోకుండా కార్మికులు తమ హక్కులు కోసం పోరాటం చేస్తున్నారనీ ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మికులకు వ్యతిరేకంగా కరోనా ముసుగులో సరళీకరణ విధానాలు కొనసాగిస్తూ పనిచేస్తున్నాయి ఇవన్నీ అమెరికాలాంటి సంపన్న దేశాల కోసం అమలు చేస్తున్నవే అందుకే అన్ని దేశాల్లోని కార్మికులు ఉద్యోగులు "ఉపాధి రహిత అభివృద్ధి" పేరిట జరిగే సంస్కరణలను వ్యతిరేకిస్తూ మేడే స్ఫూర్తితో ఐక్య పోరాటాలను నడపాల్సిన అవసరం ఉందనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లిక్కి బాలరాజు అన్నవరపు సత్యనారాయణ రేపాకుల శ్రీనివాస్ నాయకులు కే సమ్మయ్య కేహెచ్ ప్రసాద్ నాగకృష్ణ రాజారావు సందకూరి లక్ష్మి నందిపాటి రమేష్ అమర్ సింగ్ ఇందిరా వాణి సక్రం రామ్ చరణ్ బాలకృష్ణ విజయలక్ష్మి రాములు తదితరులు పాల్గొన్నారు.



## బుద్ధ విహార్ ప్రారంభోత్సవానికి కల్వకుంట్ల కవిత ను ఆహ్వానించిన హుంసా గ్రామ ప్రముఖులు

సాలూరా మండలం, మే 1, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా సాలూరా మండలం, హుంసా గ్రామంలో నూతనంగా నిర్మించిన బుద్ధ విహార్ ను మే 12వ తేదీ బుద్ధపూర్ణిమ సోమవారం రోజున ప్రారంభించనుండగా, ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించాలని కోరుతూ గ్రామ ప్రముఖులు కలిసి గురువారం రోజున కవిత నివాసానికి వెళ్లి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె సానుకూలంగా స్పందిస్తూ, కార్యక్రమానికి హాజరవుతానని తెలిపారు. ఈ బౌద్ధ ఆధ్యాత్మిక కేంద్ర ప్రారంభోత్సవం హుంసా గ్రామానికి ఓ గౌరవకారక సందర్భమై నిలవనుందనీ, బుద్ధ విహార్ నిర్మాణం బౌద్ధ మతానికి చెందిన ప్రజల ఐక్యతకు, సామాజిక సమరసతకు చిహ్నంగా నిలుస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జక్కా సంజు పటేల్, భలేరావు గౌతమ్, భలేరావు బస్వంత్, భలేరావు శ్రీకాంత్, భలేరావు రావణ్, భలేరావు లాలైయా తదితరులు పాల్గొననున్నారు.

# బెటాలియన్ క్యాంపును సందర్శించిన కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 1(సమయం న్యూస్): కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని చాతకొండ 6 వ బెటాలియన్ ను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సందర్శించారు. ఈ సందర్భనలో భాగంగా కలెక్టర్ నూతనంగా శిక్షణ పొందిన ఎస్ డి ఆర్ ఎఫ్(స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) 100 మంది సభ్యులతో కూడిన బృందంతో ముచ్చటించి ఆపదల సమయంలో వారు చేపట్టే చర్యలను వారి వద్ద ఉన్న పరికరాలను పరిశీలించి వాటిని ఏ విధంగా ఉపయోగించాలో అడిగి తెలుసుకున్నారు. అనంతరం బెటాలియన్ లో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్ ను పరిశీలించి తగు సూచనలు చేశారు.



బెటాలియన్లు నూతనంగా ఏర్పాటు చేసిన మట్టితో ఇటుకల తయారీ యంత్రాలను

పరిశీలించి ప్రయోగాత్మకంగా మట్టి ఇటుకలతో రోడ్డు తయారీ చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. బెటాలియన్ అభివృద్ధి పనుల గురించి బెటాలియన్ అసిస్టెంట్ కమాండర్ అబ్దుల్ రషీద్ బెటాలియన్ ఉన్నత అధికారులతో కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు.



## శ్రీ విజయ సాయి పాఠశాల విద్యార్థులను అభినందించిన ఏసిపి శ్రీనివాస్

బోధన్ పట్టణం, మే 1, సమయం న్యూస్ : పదవ తరగతి పరీక్షలలో శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాల ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బోధన్ ఏసిపి శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. గురువారం రోజున పాఠశాలలో పాఠశాల నిర్వాహకులచే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసిపి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్కులు మాత్రమే విద్యార్థి ప్రతిభకు కొలమానం కావని, తక్కువ మార్కులు వచ్చిన వారూ సమాజంలో ఉత్తమ వ్యక్తులుగా ఎదగగలరని అన్నారు. విద్యార్థులు లక్ష్యసాధనకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని, కేవలం పరీక్షల ఫలితాలకే నిరాశ చెందకుండా పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. సమాజాన్ని అర్థం చేసుకునే దృష్టితో ఉన్నత విద్యలో విజయం సాధించాలన్నారు. పాఠశాల నిర్వాహకులు ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్, చక్రవర్తి మాట్లాడుతూ, 100% ఉత్తీర్ణత సాధించిన తమ పాఠశాల విద్యార్థులపై గర్వంగా ఉందన్నారు. తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఇందుకు సహకరించిన తమ పాఠశాల ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శాలువా, పూలగుచ్చాలతో ఘనంగా సన్మానించారు.



## పోలీసులు వాహన తనిఖీలు – నిబంధనలు ఉల్లంఘించినవారికి జరిమానాలు

బోధన్ పట్టణం, మే 1, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని కొత్త బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, రైల్వే ట్రాక్ ప్రాంతాల్లో గురువారం ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రతిరోజు పట్టణ పోలీసులు, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబడ్డాయి. వాహన ధ్రువపత్రాలు లేని వారిని గుర్తించి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు మాట్లాడుతూ, డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్ తదితర ధ్రువపత్రాలు తప్పనిసరిగా వాహనదారులు వెంట ఉంచాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదని వీటికి పాల్పడినయితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్ సేఫ్టీని కాపాడటం కోసం ఇలాంటి తనిఖీలు ప్రతిరోజూ కొనసాగుతాయని తెలిపారు. ఈ తనిఖీల్లో పట్టణ సీఐ వెంకట నారాయణ, ఎస్ఐ హాబీబ్, ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు. బోధన్ ట్రాఫిక్ పోలీసులు రోడ్డుపై ప్రమాదాలను తగ్గించేందుకు ప్రజల సహకారాన్ని కోరుతున్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్లీన్ అండ్ గ్రీన్ చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

* **జిల్లా వైద్యాధికారి గాయత్రి దేవి పిలుపు**

జిన్నారం, మే 1,సమయం న్యూస్: ప్రభుత్వ ఆసుపత్రుల్లో పచ్చి దనం, పరిశుభ్రత చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావా లని జిల్లా వైద్యాధికారి గాయత్రి దేవి పిలుపు నిచ్చారు.సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన జిన్నారంలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె రోగులకు అందుతున్న సేవల గురించి ఆమె అడిగి తెలుసుకున్నారు.ప్రతి గురువారం హెల్త్ ఎర్లీ ఓపి కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని, ఆస్పత్రిలో ప్రసూతి సౌకర్యాలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది పనితీరుపై ఆమె సంతృప్తి చెందారు. ఇటీవల నూతనంగా నిర్మిస్తున్న ఆస్పత్రి భవనాన్ని ఆమె పరిశీలించారు. రోగులకు మరిన్ని మెరుగైన సేవలు అందించాలని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం ఆస్పత్రిలో 14 మందికి ప్రసూతి సౌకర్యాలు కల్పించినట్లు జిన్నారం వైద్యాధికారి డాక్టర్ కోమలి తారక్ జిల్లా వైద్యాధికారికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కోమలి తారక్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో

# మహనీయుల జయంతి కార్యక్రమం విజయవంతంగా ముగిసింది



బోధన్ పట్టణం, మే 1, సమయం న్యూస్: బోధన్ అంబేద్కర్ చౌరస్తాలో ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి సభ ఏప్రిల్ 30 బుధవారం రోజున ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం మే 1 ఉదయం 6 గంటల వరకు సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ దళిత అధ్యక్షుడు డాక్టర్ జె బి రాజు, డీజేఏసీ చైర్మన్, ఫ్యాకల్టీ ఆఫ్ లా మాజీ డీన్ డా. గాలి వినోద్ కుమార్ హాజరయ్యారు. సభ ప్రారంభంలో డా. బీఆర్ అంబేద్కర్, జ్యోతిరావ్ పూలే తదితర మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పహల్గాం ఉగ్రదాడిలో మరణించినవారికి రెండు నిమిషాల మౌనంతో నివాళులర్పించారు. డా. గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ, అత్యధిక సంఖ్యలో ఉన్న దళితులు ఆధిపత్యానికి దూరంగా ఉండటం ఆవేదనకరం అన్నారు. అంబేద్కర్ వాదాన్ని ఆచరణలో పెట్టడంలో మనం విఫలమవుతున్నామని అన్నారు. కులాల పేరుతో దళితులు విభజించుకోవడం అభివృద్ధికి ప్రధాన అడ్డంకి అని వివరించారు. ప్రపంచ బ్యాంకు నిధుల వంటివాటిపై దళితులు తమ హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. మహనీయుల జయంతులు జరుపుకోవడమే కాదు, వారి ఆలోచనల్ని జీవితంలో పాటించడం వల్లే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు బహుజన నాయకులు అష్టగంగాధర్, గజ్జల అశోక్ పద్మ, అందె ప్రశాంత్, మహారాష్ట్ర కళాకారుల బృందం వారిచే నిర్వహించిన పాటలు, నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. మహనీయుల జయంతి కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో పరిమి కోటేశ్వరరావు, నీ రెడీ ఈశ్వర్ సింగడే పాండు, కొండ్ర వెంకటి, కారం స్వామి, దూప్ సింగ్ వాగ్మారే సూర్యకాంత్, గంధం రాజేష్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి విద్యార్థులను అభినందించిన కలెక్టర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే1 (సమయం న్యూస్): ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన కృష్ణవేణి విద్యార్థులను గురువారం కలెక్టర్ జితేష్ పాటిల్ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అభినందించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ లో 1000 కి 994 మార్కులు సాధించిన కె. హాసిని బైపీసీలో 1000కి 994 మార్కులు సాధించిన బి.జోష్న లను ప్రశంసించారు. అదేవిధంగా జూనియర్ ఇంటర్ ఎంపీసీలో 470కి 468 మార్కులు సాధించిన ఆర్.భువనకృతి బి.పవిత్రలను బైపీసీలో 440కి 436 మార్కులు సాధించిన ఆయేషా ముమ్మాదిని అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి జిల్లా ప్రగతిని రాష్ట్రవ్యాప్తంగా ఇనుమడింప చేసిన విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో ఇంకా మంచి మార్కులు తెచ్చుకొని తమ జీవితాలను వెలుగు బాటలో ఉండే విధంగా కృషి చేస్తూ తల్లిదండ్రుల ఆశలను సఫలీకృతం చేయాలని ఆకాంక్షించారు. అదేవిధంగా శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గం నుండి విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించడం గొప్ప విశేషమని భారత దేశ అభివృద్ధికి తమ వంతు కర్తవ్యంగా పాటుపడుతూ దేశ సమగ్ర అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షిస్తూ తల్లితండ్రుల యొక్క ఆశయ సాధనకు కృషి చేయాలని కొనియాడుతూ విద్యార్థులు ఈ విధమైన మార్కులు సాధించడానికి కృషిచేసిన అధ్యాపక వర్గానికి యాజమాన్యానికి శుభాభినందనలు తెలియజేశారు.

# 10 పరీక్షల్లో సత్తా చాటిన స్వాతి స్కూల్ విద్యార్థులు






* **600 గాను 589 మార్కులు సాధించిన అభినవ్ సాయి**
* **స్కూల్ యాజమాన్యం సంబరాలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే1(సమయం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రాంతంలోని బొల్లోరు గూడెం ఏరియాలో ఉన్న స్వాతి హై స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు చక్కని చదువు అందిస్తూ ముందుకు పోతుంది. ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో స్వాతి స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. 600గాను 589 మార్కులతో అభినవ్ సాయి మొదటి స్థానంలో నిలిచారు. పాల్వంచ ప్రాంతంలో ఉన్న ఒకే ఒక స్కూల్ స్వాతి స్కూల్ కే ఘనత దక్కింది. మిగతా విద్యార్థులైన పి.సాయి హర్ష 551, బి.రోహిత్ 548, జి.అన్వేష్ 547, ఎమ్.కమల్ 516, ఎస్కె.ఇష్రత్ 510, మార్కులు సాధించి స్కూల్ కు మంచి పేరు తీసుకురావడం జరిగింది. మరికొందరు విద్యార్థులు కూడా అత్యధిక మార్కులు సాధించి పై చదువుల నిమిత్తం అర్హత సాధించారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించడం పట్ల స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించి సంబరాలను చేసుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నీలిమ చౌదరి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు చౌదరిలు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో తమ స్కూల్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ముందంజలో నిలవడం పట్ల గౌరవంగా ఉందన్నారు. నాణ్యమైన విద్యను అందించడం లక్ష్యంగా స్వాతి స్కూల్ యాజమాన్యం ముందుకు పోతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులకు చక్కటి సదువును అందించి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు తమ వంతుగా కృషి చేస్తామని స్పష్టం చేశారు.

### విశ్వజ మొదటి నెల ఆదాయం

# షిరిడి సాయిబాబ దేవాలయ నిర్మాణానికి విరాళం

శివంపేట్ మే 1 ( సమయం న్యూస్) శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ విశ్వ మందిరం గుంటూరు పిఠాధిపతుల ఆశీస్సులతో నిర్మించిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనము శ్రీ షిరిడి సాయిబాబా పంచవటి సహిత దేవాలయ నిర్మాణానికి స హృదయంతో ఎందరో భక్తులు ముందుకు వచ్చి తమకు తోచిన విధంగా సహాయం అందిస్తున్నారు. శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, హై కోర్ట్ సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ మనవరాలు చిరంజీవి విశ్వజ శ్రీ జిన్నారం పెద్దగౌని శ్రీనివాస్ గౌడ్ మరియు శ్రీమతి స్వరాజ్యలక్ష్మి కుమార్తె బివిఆర్టిఐ నుండి ఇంజనీరింగ్ పూర్తి చేసుకొని గత నెలలొ అమెజాన్ గ్రూప్ కంపెనీలో చేరి తన మొట్టమొదటి నెల ఆదాయం నుండి పదివేల రూపాయలను శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ కు అందజేశారు .చిరంజీవి విశ్వజ ఆయురారోగ్యాలతో భవిష్యత్తులో ఉన్నత స్థాయిని అధిరోహించాలని ఆ దత్తాత్రేయమా స్వామి ఆశీస్సులు సదా వర్షించాలని ప్రార్థిస్తూ చిరంజీవి విశ్వజను ఆశీర్వదిస్తూ అభినందిస్తున్నాను. శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులందరూ చిరంజీవి విశ్వజకు హార్థిక అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.








# ఘనంగా మేడే వేడుకలు

రాయపోల్ మే 01. మండల కేంద్రం రాయపోల్తోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గురువారం 139 వ కార్మిక దినోత్సవాన్ని ఏఐటీయూసీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, సిఐటియు మండల అధ్యక్షుడు పొట్టొల్ల స్వామి ల ఆద్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించి, బాసటగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు అర్జున్, పెద్ద మల్లేశం, చిన్న మల్లేశం, జలంధర్, నరేందర్, స్వామి, కనకరాజు సిఐటియు నాయకులు నాగరాజు, ఎల్లం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సందడిగా మొదలైన సమ్మర్ క్యాంపులు

*** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ క్యాంపులకు అనూహ్యస్పందన**

అంబర్ పేట, మే 1(సమయం న్యూస్) అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేసిన స్పోర్ట్స్ అథారిటీ అధికారులు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు 2025 ఈరోజు ఘనంగా ప్రారంభమైనాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని స్పోర్ట్స్ స్టేడియాలతో పాటు 32 జిల్లా కేంద్రాల్లో ఈ ఉదయం నుండి ఈ శిబిరాలు సందడిగా ప్రారంభమైనాయి.

రాష్ట్రవ్యాప్తంగా జూన్ 6వ తేదీ వరకు కొనసాగనున్న ఈ శిబిరాలలో పాల్గొంటున్న యువ క్రీడాకారులకు అవసరమైన అన్ని సదుపాయలను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అందజేసింది. క్రీడా సామాగ్రిని అందించడంతోపాటు ఆయా క్రీడాంశాల్లో అసిస్టెంట్ కోచులుగా వ్యవహరించే అర్హులైన సీనియర్ ప్లేయర్లకు గౌరవ వేతనం కూడా పెంచింది. ఈ శిబిరాలలో పాల్గొనే క్రీడాకారులు ఆన్లైన్



ప్రక్రియ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. గతంలో 2500 మంది క్రీడాకారులు నగరంలో వేసవి శిక్షణ శిబిరాల్లో పాల్గొనగా, ఇప్పటికే దాదాపు 4వేల మంది ఈ శిబిరాల్లో పాల్గొనడానికి మంది ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.



రెండు మూడు రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఈ సంవత్సరం జంట నగరాల స్టేడియంలో ప్రయోగాత్మకంగా ఈ వేసవి శిక్షణ శిబిరాల్లో పాల్గొనే విద్యార్థుల తల్లిదండ్రులకు యోగా మరియు జుంబా డాన్స్ ఉచితంగాకార్యక్రమాలు ఏర్పాటు చేస్తుండడం తో అనూహ్యస్పందన కనిపిస్తోంది. ఇవి శిబిరాల్లో పాల్గొనే క్రీడాకారులకు అన్ని రకాల మెడికల్ సదుపాయాలు మరియు మంచినీటి వసతి కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్టం చేయడంతో ఇషి ఈ క్యాంప్స్ కు విపరీతమైన క్రేజ్ ఏర్పడిందని స్పోర్ట్స్ అథారిటీ అధికారి ఒకరు తెలిపారు నగరంలోని సైక్లింగ్ వేలో డ్రమ్ లో జరిగిన వేసవి శిక్షణ శిబిరాల ప్రారంభ కార్యక్రమానికి సైకిల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెక్రెటరీ మణిందర్ సింగ్, మ్యాక్స్వెల్ ట్రావెల్ స్టేడియం గోకుల్ నందకిషోర్ గోకుల్ పాల్గొన్నారు. యూసుఫ్ గూడా స్టేడియంలో జరిగిన ప్రారంభ కార్యక్రమానికి సామాజిక సేవకులు నవీన్ యాదవ్ పాల్గొనగా, ఎల్బీ స్టేడియం జింఖానా గ్రౌండ్ గచ్చిబౌలి స్టేడియం సరూర్నగర్ స్టేడియంలో క్రీడా కారుల తల్లి తండ్రుల ఆనందోత్సవాల మధ్య నిరాడంబరంగా ఈ కార్యక్రమాలు మొదలైనాయి.

# ఆస్తి పన్ను, ఎల్ఆర్ఎస్2020 గడువు పొడిగింపు

బోధన్ పట్టణం, మే 1, సమయం న్యూస్ : హైదరాబాద్ కమిషనర్, పురపాలక సంచాలకుల ఆదేశాల మేరకు 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను చెల్లింపు గడువు తేది: 01.05.2025 నుండి 07.05.2025 వరకు 5% రాయితీతో పొడిగించబడిందనీ కావున, బోధన్ పట్టణ వాసులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తక్షణమే ఆస్తి పన్ను చెల్లించి రాయితీ పొందగలరనీ కమిషనర్ వెంకటనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ 2020 (ఇంటి స్థలాల క్రమబద్ధీకరణ) పథకం గడువును జీవో.ఎమ్ ఎస్. నెం.28, తేదీ 20.02.2025 ప్రకారం



03.05.2025 వరకు పొడిగించినట్టు సమాచారం. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధిలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఆస్తిపన్ను రాయితీ, ఎల్ఆర్ఎస్ గడువు, మరియు బోధన్ మున్సిపాలిటీ సేవలు వంటి కీలక అంశాలపై ప్రజలు పూర్తి సమాచారం తెలుసుకొని తగిన చర్యలు తీసుకోవాలని కోరడమైనది.

# అందుబాటులో పత్తి విత్తనాలు

*** జిల్లా పాలనాధికారి రాజర్షి షా**

ఆదిలాబాద్ మే 1 (సమయం న్యూస్) : గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో వానాకాలానికి సంబందించిన పత్తి విత్తనాల లభ్యత గురించి కంపెనీల వారిగా డిస్ట్రిబ్యూటర్ల వారిగా అడిగి తెలుసుకుని, వ్యవసాయ శాఖకు విత్తనాల లభ్యత గురించి క్రమం తప్పకుండా సమాచారం ఇవ్వాలని సూచించడం జరిగింది. రానున్న వానాకాలానికి పత్తి విత్తనాల లభ్యత విరివిగా ఉందని, ఎటువంటి కొరత లేకుండా ముందస్తుగా కంపెనీల నుండి విత్తన సరఫరా ప్రణాళికను సిద్ధం చేయించి రోజువారి విత్తన లభ్యతను వ్యవసాయశాఖ ద్వార ప్రజలకు సమాచారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వ్యవసాయశాఖ, రెవెన్యూ శాఖ పోలీసు శాఖ సిబ్బంది తమతమ మండల పరిధిలో విత్తన డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసి రాబోవు వానాకాలంలో విత్తన లభ్యతా




నఖిలీ విత్తనాలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. అదే విధంగా మండలంలోని ట్రాన్స్పోర్ట్ ఏజన్సీలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో విరివిగా తనిఖీ చేసి ఏదైనా విత్తనాలు బిల్లులు లేకుండా రవాణా చేసినచో కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించడమైనది. ముఖ్యంగా, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల వారిగా షెడ్యూల్ తయారుచేసి రైతులకు విత్తన కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తల పైన నఖిలీ విత్తనాలను గుర్తించడంలో అవగాహణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది. అదే విధంగా గత సంవత్సరం మాదిరిగా రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులను గోదాములలో పఠిష్ట నిఘా ఏర్పరచి ఎలాంటి బ్లాక్ మార్కెట్కు పత్తి విత్తనాలు తరలకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. మన జిల్లాలో ఈ సంవత్సరం 4,40,000 ఎకరాలలో పత్తి పండించవచ్చని అంచనా వేయడం జరిగింది. ఇందుకు గాను 11,00,000 విత్తన ప్యాకెట్లు వివిధ కంపెనీల హైబ్రిడ్ల అవసరం కాగా, కంపెనీలు 21,60,000 ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరుగుతుంది కనుక ఈ సంవత్సరం పత్తి విత్తనాలు విరివిగా అందుబాటులో ఉంటాయి. వ్యవసాయశాఖ ఇట్టి విషయాన్ని రైతుల్లో తెలియజేయాలని తెలపడం జరిగింది. ఈ సమావేశంలో,అడిషనల్ కలెక్టర్ శ్యామల దేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ సలోని ఛబ్రా, RDO వినోద్ కుమార్, DSP జీవన్ రెడ్డి, DSP IB శ్రీనివాస్, జిల్లా వ్యవసాయాధికారి శ్రీధరస్వామి, ADAలు, తహసిల్దార్ వ్యవసాయాధికారులు పాల్గొన్నారు




# పారిశ్రామిక వాడల్లో ఘనంగా కార్మికులదినోత్సవ వేడుకలు

జిన్నారం, మే 1,సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం లోని కాజిపల్లి, బొల్లారం పారిశ్రామిక వాడల్లో ఘనంగా కార్మికుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మేడే అంటే పోరాట దినమని, అనేకమంది వీరులు అమరులైన రోజునే కార్మికుల దినోత్సవంగా జరుపుకొంటున్నామనీ కార్మిక నాయకులు గుర్తుచేశారు. పలు పరిశ్రమల ముందు కార్మికులు ఎర్రజెండాలు ఆవిష్కరించి కార్మిక లోకానికి కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. చికాగో నగరంలో అమరులైన కార్మికుల రక్తంతో ఎర్రజెండా ఆవిర్భవించిందని, ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని విధానం అమలులోకి వచ్చిందని గుర్తు చేసుకున్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాన్ని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అనేక సవరణలు చేసి కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాన్ని మార్చి కార్మికులకు న్యాయం చేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల కార్మిక నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారతకు పెద్దపీట

*** ఇందిరా మహిళా శక్తి కార్యక్రమల సమీక్షలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.**

సంగారెడ్డి మే 1(సమయం న్యూస్) : జిల్లాలో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లోనీ మిని సమావేశమందిరంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ... జిల్లాలో మహిళా సాధికారత లో భాగంగా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా డ్రోన్లు , మహిళా పెట్రోల్ బంకులు, కమర్షియల్ కాంప్లెక్స్లు, ఇటుకల తయారీ, విద్యార్థులకు ఏకరూప దుస్తుల కుట్టు లాంటి కార్యక్రమాలు జిల్లాలో మహిళలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. మహిళా సంఘాల మహిళలు వారి ఉత్పత్తులైన లక్క బొమ్మలు, జూట్ బ్యాగులు తయారుచేసి సంగారెడ్డిజిల్లా పేరు మీద మంజీరా మహిళా శక్తి అనే స్టాల్ను శిల్పారామంలో ఏర్పాటు చేసి, వాటిని విక్రయించి జిల్లాకు దేశవ్యాప్తంగా గుర్తింపు తేవాలన్నారు. న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల్లో ఉన్న మహిళలందరూ తప్పనిసరిగా 100 శాతం అక్షరాస్యత కలిగి ఉండాలన్నారు. డ్రోన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు 80% సబ్సిడీ కింద డ్రోన్లు అందించలన్నారు. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మహిళా పెట్రోల్ బంకుల్ని ఈ నెలలో ప్రారంభించుకోవాలన్నారు. క్యాబ్ డ్రైవర్ గా శిక్షణ పొంది, లైసెన్స్ తీసుకున్నా మహిళలకు జిల్లాలో ఉన్న ప్రైవేటు కంపెనీలలో డ్రైవర్లుగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. టూ వీలర్, 4 వీలర్ లాంటి వాహనాలను నడిపించే ఆసక్తి ఉన్నవారినీ హైదరాబాదులో ఉన్న శిక్షణ కేంద్రంలో శిక్షణ కల్పించి, ఆర్థిక సహాయం అందించి, ఉపాధి కల్పించాలన్నారు. మహిళా సాధికారత లో భాగంగా మహిళల్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , పి డి డి ఆర్ డి ఏ జ్యోతి , పి డి మెప్మా గీత , సంబంధిత శాఖల అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు .



# సిఎంఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

***జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

నిర్మల్ మే 1( సమయం న్యూస్) : జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సిఎంఆర్ సరఫరాలో ప్రతీ మిల్లరూ గడువులోపు లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత మిల్లర్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇక నుంచి రైస్ మిల్లర్లకు ధాన్యాన్ని కేటాయించాలంటే వారు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలకు లోబడి ధాన్యాన్ని ప్రభుత్వానికి అందజేస్తామన్న ఒప్పందం చేసుకుంటేనే వారికి ధాన్యం కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా, యాక్షన్ ప్యాడికి సంబంధించిన మిగిలిన మొత్తం వెంటనే డిపాజిట్ చేయాలని సూచించారు. రైస్ మిల్లులలో హమాలీల సంఖ్యను పెంచి మిల్లింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మిల్లర్లకు నిర్ధేశించిన లక్ష్యాలు, ఇప్పటివరకు సరఫరా చేసిన సిఎంఆర్, మిగిలిన ధాన్యం, రోజువారీగా తరలిస్తున్న లారీల వివరాలను రైస్ మిల్లుల వారీగా కలెక్టర్ సమీక్షించారు. రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు మిల్లుల్లో ధాన్యం నిల్వ, సామర్థ్యం, అన్లోడింగ్ పరిస్థితులు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, రోజువారీ నివేదికలు అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, డీఎం సివిల్ సప్లయిస్ సుధాకర్, ఎల్డిఎం రామ్ గోపాల్, పౌర సరఫరాల అధికారులు, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ముంబయి డబుల్ హ్యాట్రిక్.. రాజస్థాన్ ఇంటికి



జైపూర్: ఐపీఎల్ 18 సీజన్‌లో ముంబయి ఇండియన్స్ వరుసగా ఆరో విజయం సాధించి డబుల్ హ్యాట్రిక్ కొట్టింది. రాజస్థాన్ రాయల్స్‌ను వారి సొంత గడ్డపై 100 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 217 పరుగుల స్కోరు చేసింది. ఈ భారీ లక్ష్యఛేదనలో రాజస్థాన్ 16.1 ఓవర్లలోనే 117 పరుగులకు ఆలౌటైంది. ముంబయి బౌలర్ల ధాటికి రాజస్థాన్ బ్యాటర్లు వరుసగా పెవిలియన్ బాటపట్టారు. జోఫ్రా ఆర్చర్ (30) టాప్ స్కోరర్. యశస్వి జైస్వాల్ (13), రియాన్ పరాగ్ (16), ధ్రువ్ జురెల్ (11), శుభమ్ దూబె (15), నితీష్ రాణా (9) పరుగులు చేసి వెనుదిరిగారు. గత మ్యాచ్ సెంచరీ హీరో వైభవ్ సూర్యవంశీ ఈ సారి పరుగుల ఖాతా తెరవలేదు. హెట్‌మయర్ కూడా డకౌటయ్యాడు. ముంబయి బౌలర్లలో కర్ణ్ శర్మ 3, ట్రెంట్ బౌల్ట్ 3, జస్‌ప్రీత్ బుమ్రా 2, దీపక్ చాహర్, హార్దిక్ పాండ్య ఒక్కో వికెట్ పడగొట్టారు. 11 మ్యాచ్‌ల్లో ఎనిమిదో ఓటమిని చవిచూసిన రాజస్థాన్ అధికారికంగా ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఈ మ్యాచ్‌లో భారీ విజయం అందుకున్న ముంబయి (14) పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబయికి ఓపెనర్లు రికెల్‌టన్ (61; 38 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లు), రోహిత్ శర్మ (53; 36 బంతుల్లో 9 ఫోర్లు) అర్ధ శతకాలు బాది శుభారంభం అందించారు. ఈ జోడీ తొలి వికెట్‌కు 116 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. ఎడాపెడా బౌండరీలు బాదుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. ఈ క్రమంలో 11 ఓవర్లకు 108కి చేరింది. తీక్షణ వేసిన తర్వాతి ఓవర్‌లో రికెల్‌టన్ క్లీన్‌బౌల్డ్ కాగా.. రియాన్ పరాగ్ వేసిన 13 ఓవర్‌లో జైస్వాల్‌కు క్యాచ్ ఇచ్చిన రోహిత్ పెవిలియన్ చేరాడు. తర్వాత వచ్చిన సూర్యకుమార్ యాదవ్ (48*; 23 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు), హార్దిక్ పాండ్య (48*; 23 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) చెలరేగడంతో ముంబయి స్కోరు సాధించింది. ఫజల్ హక్ ఫారూఖీ వేసిన 18 ఓవర్‌లో హార్దిక్ మూడు ఫోర్లు, ఒక సిక్స్ బాదాడు.



## అర్షద్ నదీమ్ ఇన్‌స్టా ఖాతా భారత్‌లో బ్లాక్!

పహల్గాం ఉగ్రదాడి ఘటన తర్వాత భారత్ పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తత మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో పాక్‌కు సంబంధించి యూట్యూబ్ ఛానల్స్ ఇతర సోషల్ మీడియా ఖాతాలను మన దేశంలో బ్లాక్ చేసిన భారత్.. తాజాగా మరో క్రీడాకారుడి ఖాతాపై చర్యలు చేపట్టింది. ఆ దేశ అథ్లెట్ అర్షద్ నదీమ్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను భారత్‌లో నిలిపివేసింది. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు 26 మంది ప్రాణాలు బలిగొన్న సంగతి తెలిసిందే. దీంతో పాక్‌పై ప్రతీకారం తీర్చుకునేందుకు భారత్ ఎదురుచూస్తోంది. ఇందులోభాగంగా ఇప్పటికే ఆ దేశ యూట్యూబర్ హనియా ఆమిర్‌తో పాటు పలువురు క్రీడాకారుల సామాజిక మాధ్యమ ఖాతాలను బ్లాక్ చేసింది. తాజాగా నదీమ్ ఇన్‌స్టా ఖాతాలను నిలిపివేసింది. పారిస్ ఒలింపిక్స్‌లో అథ్లెట్ అర్షద్ నదీమ్ సత్తా చాటిన సంగతి తెలిసిందే. జావెలిన్ త్రోలో 92.97 మీటర్లు విసిరి స్వర్ణం సాధించాడు.

# సినిమా

## భాగ్య శ్రీ లిప్‌లాక్!



మోడలింగ్ కెరీర్‌గా ఎంచుకొన్న భామ భాగ్యశ్రీ బోర్సే. ఓ ఏజెన్సీతో కలిసి పనిచేసి పలు బ్రాండ్లకు అంబాసిడర్‌గా వ్యవహరించింది. క్యాడ్‌బరీ డైరీ మిల్క్ యాడ్‌తో ప్రసిద్ధిచెందింది. యారియాన్ 2 సినిమాతో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ అమ్మడు అందులో రాజ్యలక్ష్మీ పాత్రలో తన నటనతో యువతను ఆకట్టుకుంది. ఆ తర్వాత చందు చాంపియన్‌లోనూ నటించింది. హరీశ్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన మిస్టర్ బచ్చన్ సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా ఫ్లాప్ అయినా అమ్మడికి వరుస ఛాన్స్ లు వస్తున్నాయి. ప్రస్తుతం తెలుగులో ఇద్దరు స్టార్స్ తో నటిస్తుంది. విజయ్ దేవరకొండతో నటిస్తున్న సినిమా ఒకటి కాగా, రెండోది రామ్‌తో చేస్తున్న సినిమా. అయితే రామ్ తో చేసే సినిమా లవ్ స్టోరీ అని తెలుస్తుంది. ఆ సినిమాలో వీరిద్దరి జోడీ అదిరిపోతుందట. మరోపక్క విజయ్ దేవరకొండతో చేస్తున్న సినిమాలో అమ్మడు లిప్ లాక్స్ కూడా చేసిందని తెలుస్తుంది. లేటెస్ట్ గా లిప్ లాక్ చేసిన సాంగ్ రిలీజైంది. ఈ సాంగ్ ప్రోమో చూసిన ఆడియన్స్ భాగ్య శ్రీ ఇలా లిప్ లాక్స్ తో కూడా రెచ్చిపోతే మాత్రం ఇక అమ్మడికి టాలీవుడ్ లో టాప్ చెయిర్ ఇచ్చేయడం గ్యారెంటీ అంటున్నారు.



ఆలియా భట్ పూల చీర క్షణాలు: సంప్రదాయ చక్కదనం యొక్క సమ్మేళనం ”

## బేబమ్మ మళ్లీ వస్తోందా?





ఉప్పెన్ బ్యూటీ కృతి శెట్టికి galattadot.com నుంచి యూత్ ఐకాన్ అవార్డు లబించింది. ఈ అవార్డు వచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ఇన్ స్టాలో పోస్టు పెట్టిందీ అమ్మడు. ఈ సంవత్సరం తనకెంతో ప్రత్యేకత అంటూ చెప్పుకొచ్చింది. సూపర్ అనే హిందీ సినిమా ద్వారా ఇండస్ట్రీలోకి ప్రవేశించిన ఈ భామ ఉప్పెన సినిమాతో టాలీవుడ్ లో క్రేజీ తెచ్చిపెట్టుకుంది. ఈ సినిమాలో బేబమ్మ పాత్రలో ఒదిగిపోయింది. తన అందం, అభినయంతో కుర్రకారును కట్టిపడేసిందీ ముద్దుగుమ్మ. కర్ణాటకలోని మంగుళూరులో జన్మించిన ఈ అమ్మడు చిన్న వయసులోనే తెరంగేట్రం చేసింది. చిన్న వయస్సులో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ఈ భామ ఎంత ఫాస్ట్‌గా పీక్స్ చూసిందో.. అంతే ఫాస్ట్ గా డౌన్ ఫాల్ అయ్యింది. రామ్ పోతినేని ది వారియర్, నితిన్ మాచర్ల నియోజకవర్గం, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి చిత్రాల ఫ్లాప్స్‌తో బేబమ్మ కెరీర్ గ్రాఫ్ పడిపోయింది. నాగ చైతన్య కస్టడీతో తనను ఆదుకుంటాడేమో అనుకుంది కానీ.. అది అవ్వదమ్మ అని ఆడియన్స్ డిసైడ్ చేశారు. శర్వానంద్ ను నమ్ముకున్నా సేమ్ సిచుయేషన్. ఇక కెరీర్ ఎటు వెళుతుందా అన్న టైంలో మలయాళ మూవీ ఏఆర్ఎం ఆమెను ఫ్లాపుల నుండి గట్టెక్కించింది. అయితే ఇన్ స్టాలో యాక్టివ్ గా ఉంటున్న ఈ భామ మళ్లీ ఏ సినిమాలో కనిపించబోతోందన్నది ఆసక్తికరంగా మారింది.

## రాధిక అదుర్స్



డీజే టిల్లు సినిమాలో రాధిక క్యారెక్టర్ తో ఫేమస్ అయిన ముద్దుగుమ్మ నేహా శెట్టి. 'మెహబూబా' సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిందీ ఈ బ్యూటీ. అందం, అభినయంతో కుర్రకారు మనసులు కొల్లగొట్టింది. దీంతో వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. ఆ తర్వాత చేసిన పలు సినిమాలు అంతగా గుర్తింపును తెచ్చి పెట్టలేదు. అయినా నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటూ తన అందాలతో ఆకట్టుకుంటోందీ అమ్మడు. ఈ భామ ఫొటోస్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా నేహా శెట్టి ఇన్‌స్టా వేదికగా కొన్ని పిక్స్ షేర్ చేసింది. బ్లాక్ కలర్ లెహంగాలో మత్తెక్కిస్తోంది. హాట్ పొజులతో కుర్రకారు మనసు దోచేసిందీ అమ్మడు. వాటికి 'వారసత్వ రంగులలో చిత్రించబడిన సంస్కృతి యొక్క కాన్వాస్' అనే క్యాప్షన్ జోడించింది. ఈ ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారాయి. ఇక వాటిని చూసిన నెటిజన్లు సూపర్, మోస్ట్ బ్యూటిఫుల్ గర్ల్ ఇన్ ది వరల్డ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## నెల రోజుల్లోపే ఓటీటీలో ప్రదీప్ కొత్త మూవీ.. స్ట్రీమింగ్ ఎక్కడంటే?



హైదరాబాద్: బుల్లితెరపై ప్రేక్షకులను అలరించి, '30 రోజుల్లో ప్రేమించడం ఎలా' చిత్రంతో కథానాయకుడిగా తొలి విజయాన్ని అందుకున్నారు ప్రదీప్. తన రెండో ప్రయత్నంగా చేసిన చిత్రమే 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'. ప్రదీప్‌తో పాటు పలు షోలతో మెరిసిన దీపిక పిల్లి కథానాయిక కావడం, పవన్‌కల్యాణ్ తొలి చిత్రం పేరుతోనే ఇది రూపొందడం ప్రేక్షకుల్లో కాస్త ఆసక్తిని పెంచింది. ఏప్రిల్ 11న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ థియేటర్స్‌లో వినోదాన్ని పంచింది. థియేటర్‌లో విడుదలై నెలరోజులు పూర్తి కాకుండానే ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. తెలుగు ఓటీటీ వేదిక ఈటీవీ విన్‌లో మే 8వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఈటీవీ విన్ పోస్టర్‌ను పంచుకుంది. కథేంటంటే..: కృష్ణ (ప్రదీప్ మాచిరాజు) సివిల్ ఇంజినీర్. తన బాస్ ఆదేశాలతో భైరిలంక అనే ఊళ్లో మరుగుదొడ్లు కట్టేందుకని.. డ్రైవర్ బిలాల్ (సత్య)తో కలిసి వెళతాడు. ఆ ఊరిది ఓ విచిత్రమైన చరిత్ర. ముప్పయ్యేళ్ల కిందట వర్షాలు లేక కరవు తాండవిస్తున్న దశలో ఓ అమ్మాయి పుడుతుంది. ఆమె పుట్టగానే వర్షాలు కురుస్తాయి. ఊరి కష్టాలు తొలగిపోతాయి. ఆ అమ్మాయికి రాజకుమారి (దీపిక) అని పేరు పెడతారు. పెద్దయ్యాక కూడా ఆమె ఊరు దాటి వెళ్లడానికి వీల్లేదని, ఊళ్లో ఉన్న అరవై మంది కుర్రాళ్లల్లో ఎవరో ఒకరిని పెళ్లి చేసుకోవాలని ఊరి పెద్ద తీర్పు చెబుతాడు. అందుకు రాజకుమారి తల్లిదండ్రులు కూడా అంగీకారం చెబుతారు. రాజకుమారి పెరిగి పెద్దవుతుంది. ఆమె మనసు గెలుచుకునేందుకు ఊరి కుర్రాళ్లంతా పోటీ పడుతుంటారు. ఆమె ఏం చెబితే అది చేస్తుంటారు. బయట నుంచి ఒక్కరు కూడా ఊళ్లోకి రాకుండా చూసుకుంటుంటారు.

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131.